## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:149 | బుధవారం డిసెంబర్ 24 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధంగా ఉండాలి: సీడీఎస్ అనిల్ చౌహాన్

- యుద్ధానికి సిద్ధంగా ఉండాలి: స్వల్పకాలిక మరియు సుదీర్ఘ కాలం పాటు జరిగే యుద్ధాలకు భారత్ సిద్ధంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పిలుపునిచ్చారు.
- అణు ముప్పు: చైనా, పాకిస్థాన్ వంటి అణు సామర్థ్యం ఉన్న దేశాల నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి మనం ఎప్పుడూ సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.
- ఉగ్రవాదం - సరిహద్దు వివాదాలు: ఉగ్రవాదాన్ని అణిచివేయడంతో పాటు, సరిహద్దు వివాదాల కారణంగా వచ్చే భూతల ఘర్షణలను ఎదుర్కోవడానికి సైన్యం సన్నద్ధం కావాలని సూచించారు.



2లో


## పీఎం అభ్యర్థిగా ప్రియాంక గాంధీ..? రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్: కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధాని అభ్యర్థిగా ప్రియాంకా గాంధీని ఎన్నుకోవాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపై ఆమె భర్త రాబర్ట్ వాద్రా స్పందించారు. పార్టీ కార్యకర్తలంతా తమ సతీమణి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని..

పేజి 2లో ▶



## జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం: తితిదే ఛైర్మన్



- వైకుంఠద్వార దర్శన సమయం: తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల (జనవరి) 8 వరకు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్నట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.
- టోకెన్లు లేని వారికి అనుమతి: జనవరి 2వ తేదీ నుంచి టోకెన్లు లేని భక్తులను కూడా స్వామివారి దర్శనానికి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.

పేజి 2లో ▶

తిరుమల: వైకుంఠద్వార దర్శన ఏర్పాట్ల కోసం రెండు నెలలుగా పనిచేస్తున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం సబ్‌కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్‌పై బీఆర్ నాయుడు స్పందించారు.

## ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు

- పరిశోధనల కేంద్రం: ఆధునిక పరిశోధనలకు చిరునామాగా అమరావతి క్వాంటమ్ వ్యాలీని తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.
- క్వాంటమ్ టాక్: వేలాది మంది టెక్ విద్యార్థులతో నిర్వహించిన ఆన్‌లైన్ 'క్వాంటమ్ టాక్'లో ఆయన ప్రసంగించారు. భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.
- విశాఖ - ఐటీ హబ్: విశాఖపట్నం నగరం భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ప్రధాన చిరునామాగా మారబోతోందని, ఇప్పటికే అనేక ఐటీ కంపెనీలు అక్కడకు వస్తున్నాయని చెప్పారు.



2లో

## కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు




- అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు
- సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం
- అందుకే సచివాలయానికి రావడం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్ లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు.

పేజి 2లో ▶



## చెక్‌డ్యామ్‌లు కూలాయా.. కూల్చివేశారా ?

అంతుచిక్కని చెక్‌డ్యామ్‌ల విధ్వంసం

పరస్పర విమర్శలతో అసలు సమస్య పక్కకు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెంచడంతోపాటు రైతులకు సాగునీరు ఇచ్చేందుకు గతంలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో వందల కోట్లు ఖర్చుచేసి నిర్మించిన ఈ చెక్‌డ్యామ్స్ ద్వారా దాదాపు 10 వేల ఎకరాల్లో సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. కానీ ఇప్పుడు వాటి ఉనికే ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగిస్తోంది.

పేజి 2లో ▶

## అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ భయపడుతున్నారు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## సంక్రాంతి స్పెషల్..

ఈ 16 రైళ్లు హైటెక్ సిటీలోనే ఎక్కొచ్చు!




2లో

## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం



2లో

## అతి వేగంగా గోడను ఢీకొన్న బైక్

ముగ్గురు యువకులు దుర్మరణం




అతివేగం ముగ్గురు యువకుల ప్రాణాలను తీసింది. బైక్ అదుపుతప్పి గోడను ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలోని పోలమూరు గ్రామంలో జరిగింది. ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో పోలమూరులో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

స్థానికుల సమాచారం మేరకు అర్ధరాత్రి 12 గంటల 30 నిముషాల సమయంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళుతుండగా బైక్ అతి వేగంతో వెళ్లి అదుపుతప్పింది. రోడ్డు ఖాళీగా ఉండటంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి షాప్ గోడను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలంలోనే ఇద్దరు యువకులు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులు కొల్లు సత్యనారాయణ (28), యేలేటి అంజిబాబు (25), యేలేటి రాజు (19) గా గుర్తించారు.

పేజి 2లో ▶

# కెసిఆర్ ధోరణి మార్చుకో

**తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు**
**అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు**
**ఘాటుగా స్పందించిన డిప్యూటీ సిఎం భట్టి**



ఖమ్మం,డిసెంబర్23: తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.

గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్

# సంక్రాంతి స్పెషల్..

## ఈ 16 రైళ్లు హైటెక్ సిటీలోనే ఎక్కొచ్చు!

మొదటి పేజీ తరువాయి

సంక్రాంతికి ఊరెళ్తున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీని నియంత్రించేందుకు తాత్కాలిక స్టాపేజీని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా పలు ప్రాంతాల మధ్య సర్వీసులందించే 16 రైళ్లకు హైటెక్ సిటీ స్టేషన్ లో తాత్కాలిక స్టాపేజీ కల్పించింది. దీంతో జనవరి 7 నుంచి 20వ తేదీ వరకు హైటెక్‌సిటీ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రయాణికులు ఈ రైళ్లను హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లోనే ఎక్కొచ్చు. ఈ మేరకు ఆయా రైళ్ల నంబర్లు, గమ్య స్థానాలు, ఆ స్టేషన్‌కు రైలు చేరుకునే, బయల్దేరే సమయం వంటి వివరాలతో అధికారులు చార్ట్‌ను విడుదల చేశారు.

# అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ భయపడుతున్నారు:

మొదటి పేజీ తరువాయి

తల్లాడ: ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు.

# చెక్‌డ్యామ్‌లు కూలాయా.. కూల్చివేశారా ?

మొదటి పేజీ తరువాయి

చెక్ డ్యామ్స్ వరుసగా కూలిపోతుండటం హాట్ టాపిక్‌గా మారింది. నవంబర్‌లో గుంపుల–తనుగుల గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ రాత్రికి రాత్రే కొట్టుకుపోయిన ఘటన కలకలం రేపింది. తిరిగి రెండ్రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి శివార్లలో మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం పూర్తిగా ధ్వంసమైపోయింది. ఈ రెండిటి ఆధారంగా వందల ఎకరాలు సాగవుతున్నాయి. ఉన్నట్టుండి రెండూ కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల రైతాంగానికి తీరని నష్టం జరుగుతోంది. ఆ నష్టం ఒక ఎత్తయితే? అసలు ఉన్నట్టుండి ఈ చెక్ డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోతున్నాయి? ప్రమాద వశాత్తు అలా జరుగుతోందా? లేక పనిగట్టుకుని ఎవరైనా కూల్చేస్తున్నారా అన్న ప్రశ్నలకు ప్రస్తుతానికి సమాధానం దొరకడం లేదు. నిజానికి వరుసగా కుప్పకూలే అవకాశం లేదు. దీంతో ఇప్పుడీ ఘటను రాజకీయంగా వేడి రాజేస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల పరస్పర విమర్శలు పెంచేస్తున్నాయి. చెక్ డ్యామ్‌లు కూలిన విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ నేతలు అక్కడకు వెళ్ళి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయించిన నాసిరకం పనులు, అనాలోచిత చర్యల వల్లే చెక్ డ్యామ్ కూలిందని ఆరోపించారు. దాంతో బీఆర్ఎస్ నేతలు క్షేత్రస్థాయికి వెళ్లి అధికార పార్టీపై ఎదురుదాడి మొదలు పెట్టారు. తనుగుల దగ్గర కూలిన చెక్ డ్యామ్ దగ్గరికి మాజీ మంత్రులు హరీష్, గంగుల వెళ్లి ఇసుక మాఫియా కోసమే బాంబులు పెట్టి పేల్చివేశారని ఆరోపించారు. అది కూలిపోయిందా పేల్చివేశారా అన్న చర్చలు, విచారణలు జరుగుతుండగానే అడవి సోమన్ పల్లి వద్ద ఉన్న చెక్ డ్యామ్ కొట్టుకుపోవడం ఇంకా సంచలనమైంది. అడవి సోమన్ పల్లి విచారణకు బీఆర్ఎస్ నిజ నిర్ధారణ బృందాన్ని పంపింది. నీటిపారుదల నిపుణులు, బీఅరెస్ నేతలతో కూడిన ఆ టీమ్ శనివారం అక్కడకు చేరుకుని చెక్ డ్యామ్ కూలిపోలేదని కూల్చివేశారని ప్రకటించింది. దానికి తోడు ఆదివారంనాడు మీడియాతో మాట్లాడిన కేసీఆర్ కూడా చెక్ డ్యామ్‌లను బాంబులు పెట్టి పేల్చివేస్తారా?? ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తారా..? మేం అధికారంలోకి రాగానే దోషులు పాతాళంలో ఉన్నా పట్టుకు వస్తామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు చెక్ డ్యామ్‌ల చుట్టూ ఏం జరుగుతోందన్న చర్చలు నడుస్తున్నాయి. లక్షలాది క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు కూడా చెక్కుచెదరకుండా ఉన్న చెక్ డ్యామ్స్ ఉన్నట్టుండి, అదీ కూడా ఎలాంటి వరదలు లేని టైంలో ఎలా కొట్టుకుపోతాయని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. ఇసుక మాఫియా కోసం అధికార పార్టీ నేతలే ఇలాంటి దుశ్చర్యలకు పాలడ్డారంటూ విమర్శలు మొదలుపెట్టారు. బాంబులు పెట్టి పేల్చారంటూ ప్రతిపక్ష నేతలు పదే పదే ప్రస్తావించడం అధికార పార్టీకి కాస్త ఇబ్బందిగానే మారింది. నాణ్యతాలోపం వల్లే కూలిందని తొలుత ప్రకటించిన కారణంగా ఇప్పుడు ఆత్మరక్షణలో పడ్డామన్న అభిప్రాయం పెరుగుతోంది. లోకల్ లీడర్స్ తొందరపాటు వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని హస్తం క్యాంపులో చర్చలు సాగుతున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోయాయా.. లేక కూల్చివేశారా..? అనేది తేల్చాల్సింది ప్రభుత్వమే. ఇందుకు కారణమైన వారిని పట్టుకుని శిక్షించాల్సిందే.

# ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ**
**సిద్దార్థలో వసతి గృహం ప్రాంభించిన సత్యకుమార్ యాదవ్**

విజయవాడ,డిసెంబర్23

విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్దార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజురు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మి శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# అతి వేగంగా గోడను ఢీకొన్న బైక్

మొదటి పేజీ తరువాయి

మృతదేహాలను పంచనామా నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పెనుమంట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. యువతకు శక్తివంతమైన బైకులు ఇచ్చేముందు తల్లిదండ్రులు మరింత జాగ్రత్తలు తీసుకొని సరైన పర్యవేక్షణ కల్పించాలని హితవు పలికారు.

# సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధంగా ఉండాలి: సీడీఎస్ అనిల్ చౌహాన్

మొదటి పేజీ తరువాయి

అణు దేశాలైన చైనా, పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉన్న వేళ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయని గుర్తుచేసిన ఆయన.. స్వల్పకాలిక, సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధం ఉండాలని సూచించారు. ఈ మేరకు ఐఐటీ బాంబేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

"మన ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారు. వాటి నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలి. గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘకాలిక ఘర్షణలకు సిద్ధంగా ఉండాలి. ఇప్పటికే కొనసాగుతోన్న సరిహద్దు వివాదాల కారణంగా భూతల ఘర్షణల్లో పోరాడేందుకు సంసిద్ధంగా ఉండాలి. అయితే వీటిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలి. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ పోరాట తీరును మారుస్తున్నాయి" అని అన్నారు.

# పీఎం అభ్యర్థిగా ప్రియాంక గాంధీ..? రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

చాలా చోట్ల నుంచి ఇలాంటి డిమాండ్లు వస్తూనే ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో ప్రియాంక ముందడుగు వేయాలని.. తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందన్నారు.

ఇటీవల కాంగ్రెస్ నేత ఇమ్రాన్ మసూద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రియాంకా గాంధీ ని ప్రధాన మంత్రిగా ఎన్నుకుంటే ఆమె తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లాగా మంచి ప్రజాదరణ సొంతం చేసుకుంటారని అన్నారు. శత్రు దేశాలకు తగిన బుద్ధి చెబుతారన్నారు.రాహుల్ గాంధీ గురించి మీడియా ప్రశ్నించగా.. వారిరువురు కలిసి పని చేస్తారని చెప్పుకొచ్చారు.

# ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

"1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం" అని చంద్రబాబు వివరించారు.

# జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం: తితిదే ఛైర్మన్

మొదటి పేజీ తరువాయి

"టోకెన్లు లేకుంటే తిరుమలకు రానివ్వరంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నా. తిరుమలకు వచ్చే వారికి అనుమతి నిరాకరించే హక్కు ఎవరికీ లేదు. టోకెన్లు ఉన్న భక్తులనే దర్శనానికి అనుమతిస్తామని చెప్పాం. జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం. తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల 8 వరకు వైకుంఠద్వార దర్శనం" అని తితిదే ఛైర్మన్ వివరించారు.

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని

## నూతన సర్పంచ్ లను సన్మాంచిన మాజి జాతియా బిసి కమీషన్ సభ్యులు ఆచారి.



జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.
ఆమనగల్ పట్టణంలోని ఎస్.ఎస్.ఎస్. గార్డెన్‌లో నూతనంగా ఎన్నికైన 14 మంది సర్పంచ్‌లు, 35 మంది ఉప సర్పంచ్‌లు, 310 మంది వార్డు సభ్యులకు కల్వకుర్తి బీజేపీ నియోజకవర్గం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభ లో ముఖ్య అతిథిలుగా మాజి జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి వారితో పాటుగా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు, నాగర్ కర్నూలు ఇంచార్జ్ కెవిఎల్ రెడ్డి రాజు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్. పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా మాజి జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. మాట్లాడుతూ
బీజేపీ సాధించిన ఫలితాలు ఎవరు ఊహించనివని, పార్టీ సిద్ధాంతాలను నమ్మి కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలను గ్రామ ప్రజలు విశ్వసించి గెలిపించారని అన్నారు.
దేశంలో మార్పు కోరేది బీజేపీ మాత్రమేనని, యువత వల్లే ఆ మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్ ఎన్నికల్లో బీజేపీనే దేశానికి దిక్సూచి అవుతుందని స్పష్టం చేశారు.
ఓటమి అనేది గెలుపు మెట్లకు నాంది మాత్రమేనని, విశ్వసనీయతను నిరూపించుకుంటే విజయం తప్పకుండా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.
ఎంఎల్ఏలకు రావాల్సిన ఐదు కోట్ల రూపాయల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని విమర్శించారు. అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు.
మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పట్టించుకోలేదని, గాంధీ కళలను బీజేపీ అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్‌కు గాంధీ పట్ల నిజమైన ప్రేమ లేదని వ్యాఖ్యానించారు.
మోడీ ప్రభుత్వం కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేస్తోందని గుర్తుచేశారు.
బీజేపీ పట్టణ పార్టీ మాత్రమే కాదని, గ్రామాల్లో కూడా గెలుస్తుందని నిరూపించిందని అన్నారు. రానున్న రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో జిల్లా పరిషత్, మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
బీజేపీ నుంచి గెలిచిన కొంతమంది ఇతర పార్టీలలోకి వెళ్లారని వ్యాఖ్యానించిన ఆయన, బీజేపీ తరువాత కమ్యూనిస్టులకే కొంత చిత్తశుద్ధి ఉంటుందని అన్నారు.
గ్రామాల్లో ప్రతి వారం స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని, అవినీతి లేకుండా పాలన సాగించాలని సూచించారు. నీతి, నిజాయితీతో పనిచేస్తే గౌరవం సహజంగానే వస్తుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేస్తుందని తెలిపారు. చివరిగా, భవిష్యత్ మనదే అందరూ ధైర్యంగా ఉండాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## విద్యార్థులు అన్ని రంగల్లో ముందుండాలి.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.
మంగళవారం అమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈ మధ్యకాలంలో జరిగిన నేషనల్ కబ్బడి ఛాంపియన్ షిప్ లో తెలంగాణ టీమ్ కు కెప్టెన్ గా ఉండి మరియు బెస్ట్ రైడర్ గా రాణించిన సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సాయి చరణ్.ను ప్రముఖ సంఘ సేవకుడు సాయిరాం మెడికల్ పాపిశెట్టి రామ్. సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు. అధ్యక్షత వహించారు. కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాపిశెట్టి రామ్. విద్యార్థులు ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని అంకితభావంతో కృషిచేసి ఆ లక్ష్యాన్ని చేరుకొని విజయం సాధించాలని తెలిపారు. తల్లిదండ్రులకు గురువులకు పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన



విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు శ్రీనివాస్. భాస్కర్. మరియు అధ్యాపకులు జైపాల్, పర్వతాలు, నాగమణి, విష్ణు, రవి, లక్ష్మన్న, అలివేలు, చంద్రశేఖర్ లైబ్రేరియన్ చైతన్య, నాన్ టీచింగ్ స్టాఫ్ విజయ, రాజు, వేణుగోపాల్ సుశీల. తదితరులు పాల్గొన్నారు

## రిజర్వు సిబ్బందికి రెమ్యూనరేషన్ చెల్లించాలి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23
మహబూబాబాద్ జిల్లా లో
ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ని కలిసి గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొన్న ఏకగ్రీవ పంచాయితీలకు కేటాయించబడిన ఎన్నికల సిబ్బందికి మరియు రిజర్వ్ సిబ్బందికి రెమ్యూనరేషన్ ఇప్పించాలని జరగబోవు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మరియు ఫీడింగ్ మదర్స్ గర్భిణీ స్త్రీలను ఎన్నికల డ్యూటీ నుంచి మినయించాలని సీనియార్టీ ప్రాతిపదికన ఎన్నికల విధులు కేటాయించాలని కోరనైనది దానికి వారు అంగీకరించి ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ను ఏర్పాటు చేస్తామని హామీ



ఇచ్చారు ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణానికి రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు ఎన్నికల విధులలో పాల్గొన్న సిబ్బందికి తర్వాత రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించడానికి సహకరిస్తామన్నారు 10వ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులకు సంబంధించి స్నాక్స్ మరియు స్టడీ మెటీరియల్స్ అందించేలా చర్యలు చేపట్టాలని కోరనైనది అందుకు వారు హై స్కూల్ హెడ్మాస్టర్ మండల విద్యాధికారులు మరియు సంబంధిత పాఠ్యాంశ బోధకులను కలిపి ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు చేపడతామన్నారు ఉపాధ్యాయులంతా విద్యారంగా అభివృద్ధికి కృషి చేయాలని మన పాఠశాలల్లో చదివే బిడ్డలంతా పేద వర్గాలకు చెందిన వారిని తెలిపారు జిల్లా వ్యాప్తంగా విద్యారంగ అభివృద్ధికి ప్రణాళికను రూపొందించడానికి ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడానికి వారు అంగీకరించారు
ఇంకా ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి. రమేష్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి యాకూబ్ పి ఆర్ టి యు అసోసియేట్ కార్యదర్శి బి గీత డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు ఎస్ టి యు నుండి ప్రసాద్ ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ తపస్ నుండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించండి - గుండ్రాతి శారద గౌడ్.సీనియర్ అడ్వకేట్.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23
మహబూబాబాద్ జిల్లా లో
తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గా మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించండి ఇప్పటి వరకూ లాయర్ల సమస్యలపై ఎవరూ చేయని పనులు చేసి చూపిస్తా,బార్ కౌన్సిల్ సభ్యుల అభ్యున్నతికి పాటుపడుతా అంటూ మహబూబాబాద్ బార్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో హై కోర్ట్ సీనియర్ అడ్వకేట్ శ్రీమతి గుండ్రాతి శారద గౌడ్ లాయర్లను ఓటు అభ్యర్థించారు. తెలంగాణా బార్ కౌన్సిల్ లో సమూల మార్పులు తేవాలని,అడ్వకేట్ లకు ప్రభుత్వం ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అందేలా చేయాలని,కనీసం ఒక న్యాయవాదికి బ్యాంకు ఋణం కూడా ఇచ్చే పరిస్థితి లేదని అలాంటి సందర్భంగా వారికి ఆర్థిక స్వావలంభన కు ఒక ప్రత్యేక ఫైనాన్సియల్ సిస్టమ్ ఉండేలా ప్రభుత్వం సహకరించేలా కార్యాచరణ చేయాలని,మహిళా న్యాయవాధుల భద్రత కోసం న్యాయవాదులకు సంరక్షణ కోసం కూడా ప్రత్యేక చట్టాల రూప కల్పన చేయాలని డిమాండ్లతో వాటి సాధనకోసమే ప్రత్యేక మానిఫెస్టో తో తాను ముందుకు వచ్చినట్లు ఇప్పటివరకూ తెలంగాణా బార్ కౌన్సిల్ లో మహిళా న్యాయవాదులకు రిజర్వేషన్ లేదని ఇప్పుడు అది సాధించి మొదటిసారి తెలంగాణా బార్ కౌన్సిల్ లో మహిళా న్యాయవాదిగా పోటీ చేస్తున్నట్లు తన బయోగ్రఫీ పరిశీలించి తన సాధించే,ప్రశ్నించే గుణం చూసి తెలంగాణా బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

## గీతాంజలి పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23:
మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి పాఠశాలలోజాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులు రైతు వేషధారణలో పాల్గొని, పొలం పనులను ఆచరణలో చూశారు. వారు పంటల సాగు, నేల సారధ్యం, నీటి పారుదల పద్ధతులను అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతుల గొప్పతనాన్ని వివరిస్తూ నృత్యాలు మరియు ప్రసంగాలు చేశారు. పాఠశాల డైరెక్టర్ కోన కంచి రామకృష్ణ మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నుముక



రైతు లేనిదే మనము లేము రైతు పడే కష్టం మనం ఇంత తృప్తిగా ఉండగలుగుతున్నాం దేశానికి రైతుల యొక్క సేవ ఎంతో గణనీయం రైతే రాజు కావాలి అని వివరిస్తూ రైతు యొక్క గొప్పతనాన్ని పిల్లలకు చాలా చక్కగా వివరించారు అనంతరం రైతులకు పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు.



విద్యార్థులు నేరుగా పొలాల్లోకి వెళ్లి సందర్శించివ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ మమత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు.

## భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ పివి గారికి ఘన నివాళులు.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.
బహుభాషా కోవిదులు భారత అభివృద్ధి ప్రదాత భారతరత్న, పూర్వ ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝల. రవికుమార్ ఆమహనీయునికి ఘన నివాళులు సమర్పించారు. ముందుగా శ్రీ పి.వి చిత్రపటానికి పూలమాల వేసి శ్రీ పీవీ భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని నూతన ఆర్థిక, పారిశ్రామిక, విదేశాంగ విధానాల ద్వారా భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చారని, అపరచాణిక్యుడు శ్రీ పివి విధానాల వల్ల మన దేశం అగ్ర దేశాలతో పోటీపడే విధంగా అభివృద్ధి చెందుతోందని రవికుమార్ తెలిపారు. నేటి పాలకులు శ్రీ పి వి దారిలో పయనిస్తూ భారతదేశన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని ప్రజలు కోరుతున్నట్లు రామావఝల. తెలిపారు.



## ప్రజా రవాణా సేవలను మరింత విస్తరించి, కొత్త కాలనీల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

23 డిసెంబర్ జనసముద్రం
సికింద్రాబాద్పత్రికా ప్రకటన
అందించడంతో పాటు కొత్త ప్రయాణికులను ఆకర్షించాలనే ఉద్దేశ్యంతో టి జి ఆర్టీసీ రాణిగంజ్ డిపో, పరిధిలో ఈ సోమవారం నుంచి కొత్తగా బస్సు సేవలను ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ ఏ శ్రీధర్ గారు తెలిపారు.

**వివరాలు ఈ విధంగా ఉన్నాయి:**

సికింద్రాబాద్ నుండి ఇంద్రేశం వరకు సికింద్రాబాద్ ప్యాట్ని సి.టి.ఓ తాడుబాన్ బోయిన్పల్లి బాల్ నగర్ ప్రశాంత్ నగర్ కూకట్పల్లి కె.పి.హెచ్.బి హైదర్నగర్ మదీనాగూడ లింగంపల్లి అశోక్ నగర్ ఆర్ సి పురం ఇక్రి సైడ్ పటాన్ చెరువు ధ్రువ



హాస్పిటల్ ఇంద్రేశం క్రాస్ రోడ్ ఇంద్రేశం ప్రాంతాలకు బస్సు సౌకర్యం. కల్పిస్తూ నూతనంగా నాలుగు షెడ్యూల్స్ ఎనిమిది సర్వీసులు 32 ట్రిప్పులు ప్రతి 25 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఉండేలా ఇంద్రేశం, పటాన్‌చెరు నుంచి సికింద్రాబాద్ వరకు నేరుగా బస్సు సేవలు.
ఈ కొత్త బస్సు మార్గాల ద్వారా ఆయా కాలనీల ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన మరియు సమయపాలనతో కూడిన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాణిగంజ్%-%డిపో అందిస్తున్న బస్సు సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరుతూ రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్ గారు బస్సులో ఇంద్రేశం వరకు ప్రయాణించి ప్రయాణికుల సమస్యలను తెలుసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ అలీ గారు సి.ఆర్ సి ధర్మేందర్ కాళేశ్వర్ డ్రైవర్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆపరేషన్ వాసుదేవ్ హెడ్ కానిస్టేబుల్ విజిలెన్స్ పాల్గొనడం జరిగింది

## పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి ,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్
డిసెంబర్ 23, 2025 :
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండలం రేపల్లెవాడలో గల మహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**అహ్మద్ ఖాన్.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23
మహబూబాబాద్ జిల్లాలో
తెలంగాణ ప్రభుత్వం సోమవారం నాడు బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు దాదాపు 365.84 కోట్ల రూపాయలు విడుదల చేసి, కొద్దిపాటి ఉన్న మైనార్టీ విద్యార్థుల



ఉపకార వేతనాలు మాత్రం విడుదల చేయలేదు. మైనార్టీలలో అత్యధిక విద్యార్థులు దిగువ మధ్యతరగతి, పేదరికంతోనే ఉంటారు. అలాంటి విద్యార్థులకు ఏళ్ల తరబడి ఉపకార వేతనాలు చెల్లించక పోవడంతో వాళ్ల చదువులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు సైతం విడుదల చేయాలని కోరుతున్నాను.

# ఆశ వర్కర్స్ పై పని భారం తగ్గించాలి...

### పారితోషకం లేని పనులు చేయించొద్దు

**జనసముద్యం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 23,**

సీఐటీయూ మండల కన్వీనర్, కో కన్వీనర్ మద్దాల ప్రభాకరరావు, దూదిగం బసవయ్య ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఆశ వర్కర్స్ సమస్యను పరిష్కరించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జంగం ప్రశాంత్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడానికి ఆశ వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో ఆశ లకు లెప్రసీ సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశిస్తున్నారని దీనివల్ల ఆశ వర్కర్ల తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని ప్రతి సంవత్సరం లెప్రసి సర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా ఆశలను ఇబ్బందులు గురి చేస్తూ డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తుందని ఆశ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.గత మూడు సంవత్సరంలో లెప్రసీ సర్వే డబ్బులు చెల్లింపు కోసం పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చిందని పోరాటం సందర్భంగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తామని అంతకుముందు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చారని ఇప్పుడు ఈ అంశాలకు భిన్నంగా మళ్ళీ సమస్యలు సృష్టించడం ఆశలను గందరగోళం చేయటం సమంజసం కాదన్నారు.

పారితోషకం ఇవ్వకుండా వివిధ సర్వేల పేరుతో ఆశ వర్కర్స్ లను బండ సకిరి చేయించుకుంటూ వారిపై పని భారం పెంచుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు గతంలో పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే,పల్స్ పోలియో,ఎలక్షన్స్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. నేటికీ ఆశలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించడం లేదు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం చేయలేదు పని భారం నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి చాలీచాలని పారితోష్కాలతో ఆశలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18 వేలు నిర్ణయించి ఆశలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.దీనికి భిన్నంగా ప్రభుత్వం అదనంగా చెల్లించాల్సిన డబ్బులు కూడా ఎగ్గోట్టాలని చూడడం అన్యాయమన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలక్షన్ డ్యూటీలు చేసిన ఆశలకు ఇంకా కొందరికి డబ్బులు చెల్లించ లేదన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి వర్కర్స్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధారాణి కోటమ్మ ఉషారాణి రోజా వెంకటేశ్వరి, రమాదేవి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గౌస్ నగర్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన భూష బోయిన గీత శ్రీశైలం యాదవ్





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి మండలం లోని గౌస్ నగర్ గ్రామ సర్పంచ్ గా భూషపోయిన గీత శ్రీశైలం యాదవ్ సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థుల చేత ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ నగర్ గ్రామ సర్పంచ్ గా భూష బోయిన గీతా శ్రీశైలం యాదవ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ గీత శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. గౌస్ నగర్ గ్రామాన్ని సభ్యుల సహకారంతో అభివృద్ధి సంక్షేమం మౌలిక వసతుల కల్పనలో ప్రతి పైసా పారదర్శకంగా ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో రహదారులు శిథిలావస్థకు చేరిన వాటిని నూతన డ్రైనేజీ నిర్మాణం విద్య ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ తాగునీరు విద్యుత్ మెరుగుపరిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ముందు వరుసలో వుండే విధంగా కృషి చేస్తానని అన్నారు.

అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్ సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలోపిసిసి డెలిగేట్ మెంబర్ తంగల్పల్లి రవికుమార్ ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సున్నితమైన ఆరోగ్య అంశాలపై ఆడపిల్లలు జాగ్రత్త తీసుకోవాలి"

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23**

మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పర్సనల్ హైజిన్ వ్యక్తిగత పరిశుభ్రత పై హవోమా కంపెనీ, వరంగల్ వారిచే సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పొక్కుల సదానందం అధ్యక్షత వహించారు. కంపెనీ ప్రతినిధులు అనూష మాట్లాడుతూ అమ్మాయిలకు కౌమార దశలో వచ్చే ఆరోగ్యపరమైన సమస్యలపై అవగాహన కలిగించడం జరిగింది.



ఆడపిల్లలు సున్నితమైన అంశాల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అమ్మాయిలలో హార్మోన్స్ ప్రభావం వల్ల వచ్చే పిసిఒడి, థైరాయిడ్ సమస్యలు, అదేవిధంగా చర్మ సంబంధమైన సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుందని వాటి గురించి ప్రతి విద్యార్థి అవగాహన కలిగించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఆ సమయాల్లో అమ్మాయిలు వాడే సానిటరీ కిట్స్ మీద అవగాహన పెంచుకోవాలని అవి ఆరోగ్యానికి హాని కలగాకుండా చూసుకోవాలని వివరించారు. సాధారణంగా విద్యార్థులు తక్కువ ధరలో లభించే సానిటరీ మెటీరియల్స్ ప్లాస్టిక్తో తయారు చేయబడినవి కాకుండా కాటన్ క్లాత్ కు సంబంధించిన వాటికి మాత్రమే ఉపయోగించినట్లయితే ఇన్ఫెక్షన్ కాకుండా కాపాడతాయని విద్యార్థులకు ప్రాక్టికల్ గా చూపించడం జరిగింది. ఇలాంటి అంశాలను తమ పాటించడమే కాకుండా తమ చుట్టూ ఉండే స్నేహితులకు తెలియజేసి మంచి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్ 1,స్వాతి, యూనిట్ 2 చొప్పరి శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు కుమార్,సాదిక్ ఆలీ, భార్గవి, సృజన, స్వరూప, సురేందర్ ,నవీన్, రవి, శ్రావణ్, పూర్ణిమ, లక్ష్మి, కళావతి, సత్యనారాయణ మరియు కంపెనీ సిబ్బంది లావణ్య , భవాని తదితరులు పాల్గొన్నారు.

# అందరూ సేవ భావంతో మెలగాలి.

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

గట్టుఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్ట మొదటి సేవా కార్యక్రమం గాడేరంగుల సురేష్ అనె యువకుడు కొంత కాలంక్రితం యాక్సిడెంట్ అయింది అప్పటినుండి కాళ్లు చేతులు పని చేయడం లేదు . కనీసం తన పనులు తాను కూడ చెసుకొలెని పరిస్థితి కదలడానికి కనీసం వీల్ చైర్ కూడ లెకపొవడం తొ ఇది గమనించిన సర్పంచ్. దేరంగుల సురేష్ కు వీల్ చైర్ . మరియు 25 కిలోల బియ్యం బస్తా అందజేయడం జరిగింది . కనీసం కుటుంబం కూడా గడిచే పరిస్థితి లేదు నిరుపేద కుటుంబం . కావున గ్రామ పెద్దలు యువకులు . మరియు దాతలు సురేష్ కు మీకు



తోచినంత ఆర్థిక సాయం చేస్తే బాగుంటుంది ఒక కుటుంబానికి మేలు చేసిన వాళ్లము అవుతాం మన లొ యువకుడిని ఆదరిందాం అదుకుందాం అండ గా నిలబడదాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు. బిజెపి నాయకులు తదతరులు పాల్గోన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి ,

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 23, 2025:**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను





అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దేవాపూర్ లో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సారాయి అమ్ముతున్న వ్యక్తికి జ్యూడిషల్ రిమాండ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23**

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన తండా మల్సుర్ తండ్రి పేరు ఎల్లయ్య అనే వ్యక్తి ఇంటి వద్ద సారాయి తయారుచేస్తూ అమ్ముతుండగా, మహబూబాబాద్ ఎక్సైజ్ ఎస్సై లు అశోక్ మరియు మౌనిక ఈరోజు రైడ్ చేసి (05) లీటర్ల సారాయి మరియు (100) కిలోల నల్ల బెల్లం స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల బెల్లంపానకం అక్కడే ధ్వంసం చేయడం జరిగింది. తదుపరి అతన్ని అరెస్ట్ చేసి జడ్జి ముందు ప్రవేశపెట్టగా జడ్జి అతనికి (14) రోజుల రిమాండ్ విధించడం జరిగింది. జడ్జి ఆదేశాల ప్రకారం అతన్ని మహబూబాబాద్ జైలుకు తరలించడం జరిగింది.

ఎవరైనా సారాయి తయారుచేసినా, అమ్మినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.




# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

### సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ సూచన

**ఎల్కతుర్తి, డిసెంబర్ 23 (జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పరీక్షల సమయంలో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని, అనవసర ఒత్తిళ్లకు లోను కాకూడదని సూచించారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. మానసిక ఆరోగ్య సమస్యలు ఉంటే చెప్పుకోవడంలో వెనకాడకూడదని, పరీక్షల్లో పాస్ అవుతామా ఫెయిల్ అవుతామా అనే



భయాన్ని దూరం పెట్టి పట్టుదలతో చదవాలని అన్నారు. అలాగే గంజాయి, కొకైన్, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటివల్ల కలిగే నష్టాలను వివరించారు.ప్రతి పాఠశాల 100 గజాల పరిధిలో పొగాకు సంబంధిత ఉత్పత్తుల విక్రయాలు నిషేధమని గుర్తు చేశారు. చెడు వ్యసనాలకు బానిసలైన వారు వాటి నుంచి విముక్తి పొందేందుకు 14,416 టెలీ మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రాజశేఖర్, డాక్టర్ మునీబు, సిహెచ్ఓ నారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజు కుమార్, సోషల్ వర్కర్ నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం 1వవార్డ్ మెంబర్ గా ప్రమాణ స్వీకారం, అనంతరం తనకు ఓట్లు వేసి గెలిపించిన వారి ఇండ్లకు వెళ్లి ధన్యవాదాలు తెలిపిన వార్డు మెంబర్ సుబ్బారావు.

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 22 బ్యూరోచి టెంపుల్ టౌన్ భద్రాచలం.**

డిసెంబర్ 11వ తేదీన జరిగిన భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరచిన 1వ వార్డు అభ్యర్థి చెంచు. సుబ్బారావుసమీప ప్రత్యర్థిబీఆర్ఎస్ అభ్యర్థి పై విజయం సాధించారు. సర్పంచ్ పూనెం. కృష్ణ మరియు విజయం సాధించిన 20 మంది వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఒకటో వార్డ్ మెంబర్ సుబ్బారావు ప్రమాణ స్వీకారం అనంతరం తన వార్డులో పర్యటించి ప్రజలకు ధన్యవాదాలు చెబుతూ వార్డులో పనులను పూర్తి చేస్తానని తనను గెలిపించిన వార్డు ప్రజలకు తెలియజేశారు.



### శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనానికి వీచ్చేసిన కల్వకుంట్ల కవిత కు శాలువా తో సత్కారించి గజ మాలతో సన్మానం

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

కల్వకుంట్ల కవితక్క యాదాద్రి భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనానికి వీచ్చేసిన సందర్భంగా శాలువా తో సత్కారించి గజ మాలతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్ మేకల భాను గారు,ఉడుత అమరేందర్ మేకల లింగస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది



# షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు,

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

డిసెంబర్ 23, 2025: మంచిర్యాల జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.






పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత సమావేశంలో చర్చించిన ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించేందుకు పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదించగా కొంతమేర మంజూరు చేయడం జరిగిందని, సదరు పరిహారం మొత్తాన్ని బాధితులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం నిర్వహణలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, మంచిర్యాల జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన సంక్షేమ వసతి గృహాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్య బోధన అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, బెక్కం రాజారావు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి అంజయ్య, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహావతారంగా భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23 వ రోజు టెంపుల్ టౌన్ భద్రాచలం

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు, దశావతార మహోత్సవాల సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాద్రిలో శ్రీరామచంద్రుని నరసింహావతారంగా అలంకరించారు. భక్త ప్రహ్లాదుని రక్షించి దుష్ట దానవులను సంహరించిన నరసింహ స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి నగర ఊరేగింపు ఉత్సవంలో కూడా పాల్గొన్న భక్తులు జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ పెద్ద పెట్టున స్వామి వారిని ప్రార్థించారు.



# ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం

### హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి,ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి

ఎల్కతుర్తి, డిసెంబర్ 23(జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు, ధూపదీప నైవేద్య అర్చక సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ..ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం తేదీ.24-12-2025 బుధవారం స్థలం,తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం, హనుమకొండ జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆదేశాలతో, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ప్రతి ధూపదీప నైవేద్య అర్చకుడు తప్పనిసరిగా హాజరై,



సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల దూప దీప నైవేద్య అర్చకులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు,

### మంచిర్యాలజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

డిసెంబర్ 23, 2025: మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల డి. సి. పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి. విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీములు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాదు%-%కరీంనగర్%-%చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన,





ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాలాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలని, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భగీరథ పైపులైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్%ఁ%బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. జనవరి-2026 నెలలో రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన సంవత్సరం వస్తున్న సందర్భంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలకు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ధోరణి మార్చుకో



### తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు

### అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

### ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,డిసెంబర్23 తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.

గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి

# కోట్ల వీరాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (డిసెంబర్ 24)

పెద్దేముల్ మండల కేంద్రంలో కోట్ల వీరాంజనేయ స్వామి దేవాలయం యొక్క నూతన కమిటీని ఎన్నుకున్నట్లు పాత కమిటీ సభ్యులు సిహెచ్ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ పేరు యువసేన యూత్ అసోసియేషన్ రిజిష్టర్ నెంబర్ (962/209) చెయ్యడం జరిగిందని తెలిపారు.నూతన కమిటీ అధ్యక్షులుగా ఎండ్రికాయల



నగేష్,ఉపాధ్యక్షుడుగా బోయిని శ్రీకాంత్ ,ప్రధాన కార్యదర్శిగా బోయిని ప్రభు,సహాయ కార్యదర్శిగా సిహెచ్ అరుణ్ కుమార్,కోశాధికారిగా ఏ. గోపాల్,సంయుక్త కార్యదర్శిగా పర్యాద.అరుణ్ కుమార్,ప్రతికా సలహాదారుగా సిహెచ్ రాకేష్,సలహాదారులుగా కొత్త ఆంజనేయులు,సిహెచ్ రవి,సందీప్ చారి,ఏ నరేష్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు.కొత్తగా ఎన్నికైనా కమిటీ సభ్యులు దేవాలయం అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తామని,నిధులు సమకూర్చుకొని ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

### కటిక జంగయ్య అనే నేను సర్పంచ్ గా ప్రమాణ‌ళీకరం చేస్తున్న

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

ప్రతినిధి డిసెంబర్

కి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ & వార్డ్ సభ్యులు?భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కటిక జంగయ్య సోమవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు, బండ సోమారం సర్పంచ్



కటిక జంగయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపారు,కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ బండ సోమారం గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డు మెంబర్లకు నాయకులకు తదితరులు పాల్గొన్నారు.

# రవిబాబు మరో ఆసక్తికర సినిమా

## నేడు వివరాలు వెల్లడిస్తామని ప్రకటన



క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు మరోసారి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచే ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏనుగు తొండం ఘటికాచలం' సినిమా థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేస్తూ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. తాజాగా ఈ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చూడగానే ఇది సాధారణ సినిమాకాదు, పూర్తిగా భిన్నమైన కథతో రూపొందుతున్న సినిమా అనే ఫీలింగ్ కలుగుతోంది. వింతగా, మిస్టీరియస్‌గా ఉన్న పోస్టర్ సినిమా క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా కూడా కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనుందనే అంచనాలు మొదలయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం ఉదయం 10:30 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా టైటిల్‌తో పాటు నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను ఒకేసారి బయటపెట్టనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఈ అప్డేట్ కోసం ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ రెండు ప్రతిష్టాత్మక బ్యానర్లు ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలపడం సినిమాపై మరింత నమ్మకాన్ని పెంచుతోంది. కంటెంట్‌కు పెద్దపీట వేసే ఈ బ్యానర్ల నుంచి ఒక నాణ్యమైన సినిమా రాబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు డిఫరెంట్ కాన్సెప్ట్స్, వినూత్న కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవిబాబు, ఈసారి కూడా అదే స్థాయిలో ఒక కొత్త క్రైమ్ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలుస్తోంది.

# మూడు కేజీల బరువు పెరగడం వల్ల ఓ పెద్ద ప్రాజెక్ట్ కోల్పోయా

## - రాధికా ఆప్టే

'చక్కనమ్మ చిక్కినా అందమే' అంటుంటారు. కథానాయికలు ఎంత నాజూగ్గా ఉంటే అన్ని అవకాశాలు తలుపు తడతాయి. ఈ విషయంలో అశ్రద్ధగా ఉండటంతో ఓ పెద్ద ప్రాజెక్ట్ కోల్పోయానని బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే చెబుతున్నారు. ఆమె కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్'. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె మాట్లాడారు. "నేను ఎప్పుడైనా బరువు పెరిగితే నాకు చాలా బాధగా ఉంటుంది. ఈ హెచ్చుతగ్గుల కారణంగా శారీరకంగా ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి. నేనేమీ అబద్ధం చెప్పడం లేదు. బరువు పెరిగానని అనిపించినప్పుడల్లా త్వరగా తగ్గేయాలన్న ఆలోచన వచ్చేస్తుంది. ఈ విషయంలో ఇటీవల ఓ థెరపిస్ట్‌ను కూడా కలిశా. ఇలా అతిగా ఆలోచించడం కూడా ఓ సమస్య. బరువు పెరగడం వల్ల నాపై ప్రభావం చూపింది. అందుకే థెరపీ తీసుకోవాల్సి వస్తోంది" "కొన్ని రోజుల కిందట ఒక పెద్ద సినిమాలో అవకాశం వచ్చింది. నేను నటిస్తాననే ఉద్దేశంతోనే నా కోసం ఆ పాత్రను తీర్చిదిద్దారు. ఆ సమయంలో నేను లండన్‌లో డ్యాన్స్ నేర్చుకుంటున్నా. కొన్ని రోజులు విహారయాత్రకు వెళ్లి వచ్చాక షూటింగ్‌కు వస్తానని చెప్పా. నేను ఇక్కడకు వచ్చేసరికి కాస్త బరువు పెరిగాను. నా వయసును పరిగణనలోకి తీసుకుంటే మెటబాలిజం సమర్థంగా పనిచేస్తుంది. షూటింగ్‌కు మరో నాలుగైదు నెలలు పడుతుందని అనుకున్నా. నేను విహారయాత్ర నుంచి రాగానే వాళ్లు షూటింగ్ మొదలు పెట్టేశారు. నాతో చర్చించి నా పాత్రకు సంబంధించిన ఫొటో షూట్ చేశారు. తీరా చూస్తే, కాస్త బొద్దుగా కనిపించా. దాంతో ఆ ప్రాజెక్ట్ నుంచి నన్ను తీసేశారు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఇద్దరు కొత్త నటులను వారు పరిచయం చేశారు. వారి జీవితమే మారిపోయింది"

"ఇంతకీ నేను పెరిగిన బరువు ఎంతో తెలుసా? 3-4 కిలోలు మాత్రమే. ఒకవేళ ఆ సినిమా నేను చేసి ఉంటే, నా కెరీర్ మరోలా ఉండేది. ఏది జరిగితే అదే మంచిదనుకుంటాను. నా విలువ ఏంటో నాకు తెలుసు. హీరోయిన్‌ల బరువు గురించి మాట్లాడటం ఇండస్ట్రీలో సర్వసాధారణమే అయినా, దాన్ని జీర్ణించుకోవడం కాస్త కష్టం" అని రాధికా అభిప్రాయపడ్డారు. ఇటీవల ఇంటర్వ్యూలోనూ మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితుల కారణంగానే దక్షిణాది సినిమాలు చేయాల్సి వచ్చిందన్నారు.



# ఎఐతో పెళ్లి వీడియో

## అభిమానులను ఆట పట్టించిన జగపతిబాబు

టాలీవుడ్‌లో శోభన్ బాబు తర్వాత అంతటి ఫ్యామిలీ హీరో ఇమేజ్ సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. వరుస సూపర్ హిట్ చిత్రాలతో మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఆయన, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఊహించని స్థాయిలో సత్తా చాటుతున్నారు. అలాంటి సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయి పోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది. జగపతి బాబు ఇప్పటికే తన పెద్ద కూతురు పెళ్లిని చాలా నిరాడంబరంగా, విదేశీయుడితో జరిపించిన విషయం తెలిసిందే. అలాగే తన పిల్లల విషయంలో ఆయన ఎంతో స్వేచ్ఛనిచ్చే తండ్రిగా కూడా పేరుంది. గతంలో ఇచ్చిన పలు ఇంటర్వ్యూల్లో తన రెండో కుమార్తెకు పెళ్లి చేసుకోవాలన్న ఆసక్తి లేదని, అది పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని ఆయన స్పష్టంగా చెప్పారు. 'నా పిల్లలు ఏం చేయాలనుకుంటారో అది వారి ఇష్టం. పెళ్లి అనేది వారి ఛాయిస్. నేను ఎప్పుడూ ఒత్తిడి చేయను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో ప్రశంసలు అందుకున్నాయి. మొత్తానికి పెళ్లి కబురు అనుకుని సంబరపడ్డ అభిమానులకు ఇది ఒక స్వీట్ షాక్‌గా మారింది.

# హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై శివాజీ వ్యాఖ్యలు

## దుమారం రేపుతున్న నటుడి కామెంట్స్



హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లలో ఉంటుందని నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నిండుగా దుస్తులు వేసుకుంటేనే గౌరవం ఉంటుందన్న ఆయన వ్యాఖ్యలపై పలువురు సెలబ్రిటీలు మండిపడుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'దండోరా' ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఈవెంట్‌లో యాంకర్ డ్రెస్ సెన్స్ బాగుందని చెప్పిన శివాజీ హీరోయిన్‌ల దుస్తుల గురించి మాట్లాడారు. నటీమణులు కొంచెం డ్రెస్ సెన్స్ పాటించాలి. ఇలా చెబుతున్నందుకు ఏమనుకోవద్దు. మీ అందం మొత్తం నిండుగా వేసుకొనే దుస్తుల్లోనే ఉంటుంది. ఫ్యాషన్ దుస్తులు వేసుకున్నప్పుడు అందరూ బాగున్నాయనే అంటారు. కానీ, లోపల తిట్టుకుంటారు. స్త్రీ అంటే ప్రకృతి. ఎంత అందంగా ఉంటే అంత గౌరవం పెరుగుతుంది మా అమ్మ.. అంటే నటి సావిత్రి ఇప్పటికీ నిండైన రూపంతో గుండెల్లో కనబడుతూ ఉంటుంది. అప్పట్లో సౌందర్య ఈ జనరేషన్‌లో రష్మిక చక్కగా ఉంటారు. గ్లామర్ ఉండాలి.. కానీ దానికి ఒక హద్దు ఉండాలి. స్వేచ్ఛ అనేది అదృష్టం. దాన్ని కోల్పోవద్దు. ప్రపంచ వేదికలపై కూడా చీర కట్టులో వచ్చినవారికే విశ్వసుందరి కిరీటాలు వచ్చాయని శివాజీ అన్నారు. అయితే ఆయన వ్యాఖ్యలు దుమారాం రేపాయి. డ్రెస్సుల గురించి చులకనగా మాట్లాడారని మండిపడుతున్నారు. ఆయన మాట్లాడుతూ నేటితరం హీరోయిన్ల గ్లామర్ ప్రదర్శనపై ఘాటు విమర్శలు చేశారు. 'స్త్రీ అందం చీరకట్టులో, ఒళ్లు కనిపించకుండా వేసుకునే బట్టల్లోనే ఉంటుంది. అలా కాకుండా అభ్యంతరకరంగా బట్టలు వేసుకుంటే అందులో విలువేముంటుంది? అని శివాజీ అన్నారు.



# బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారం

సిఐడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమిషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# శివాజీ వ్యాఖ్యల రచ్చ

# దులిపేసిన సింగర్ చిన్మయి

## మా బాడీ..మా ఇష్టం అన్న అనసూయ

**శివాజీ తరపునే నేను క్షమాపణలు చెబుతున్నా: మనోజ్**



నటుడు శివాజీ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. హీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, లేదంటే వారి 'సామాన్లు' కనిపిస్తాయని శివాజీ అనడాన్ని చిన్మయి తప్పుబట్టింది. ముఖ్యంగా 'దరిద్రపు ము?' వంటి బూతు పదాలను ప్రొఫెషనల్ వేదికలపై వాడటం ఏంటని శివాజీని ప్రశ్నించింది. సామాన్లు వంటి పదాలను కేవలం 'ఇన్సెల్స్' (స్త్రీ ద్వేషులు) మాత్రమే వాడుతుంటారని ఆమె విమర్శించింది. అంతేగాకుండా హీరోయిన్లు భారతీయ సంప్రదాయం పాటించాలని చెప్పిన శివాజీ.. తాను మాత్రం జీన్స్, హూడీలు ధరిస్తారు. సంప్రదాయం గురించి అంతగా మాట్లాడేటప్పుడు ఆయన కేవలం ధోతీలు మాత్రమే కట్టుకోవాలి కదా? నుదుట బొట్టు పెట్టుకోవాలి, వివాహం అయినట్లు గుర్తుగా కంకణాలు, మెట్టెలు ధరించాలి కదా? అంటూ చిన్మయి ప్రశ్నించింది. ఒక సినిమాలో విలన్‌గా నటించిన శివాజీ.. బయట ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్త్రీలను ద్వేషించే వ్యక్తులకు హీరోగా మారుతున్నారని ఆమె ఎద్దేవా చేసింది. ఒక బహిరంగ వేదికపై మహిళల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉండటం నమ్మశక్యంగా లేదని, అసలు మహిళలను ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి. నటుడు శివాజీ వ్యాఖ్యలపై ఇప్పటికే సింగర్ చిన్మయి స్పందించగా.. తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా శివాజీకి గట్టి కౌంటర్‌ను ఇచ్చింది. అనసూయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. ఇది మా బాడీ.. మీది కాదు. మాకు నచ్చినట్లు మేం ఉంటాం అంటూ శివాజీకి కౌంటర్ ఇచ్చారు. మహిళలకు తమకు నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ ఉందని, వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం తప్పని శివాజీ వ్యాఖ్యలను పలువురు తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలను తప్పుబడుతూ ఇప్పటికే సింగర్ చిన్మయి, అనసూయ శివాజీని విమర్శించగా.. తాజాగా మంచు మనోజ్ కూడా శివాజీ పేరు ఎత్తకుండానే ఆయనకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఒక లేఖ విడుదల చేశాడు. మహిళల దుస్తుల విషయంలో నీతులు చెప్పడం, వారిపై నైతిక బాధ్యత లేదు అని ఆరోపించడం అనేది చాలా పాత కాలపు ఆలోచన. ఇలాంటి వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశను కలిగించాయని మనోజ్ పేర్కొన్నారు. సమానత్వం, గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ అనేవి చర్చించలేని అంశాలని మహిళల బట్టలపై తీర్పు ఇచ్చే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చి చెప్పారు. మహిళలను కించపరిచేలా వస్తువులుగా చూస్తూ మాట్లాడిన ఆ సీనియర్ నటుడి తరపున నేను క్షమాపణలు చెబుతున్నాను. పబ్లిక్ ఫిగర్స్‌గా ఉన్నవారు సమాజంపై తమ మాటల ప్రభావం ఉంటుందని గుర్తించి బాధ్యతగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు. హిళలకు ఎప్పుడూ గౌరవం, సమానత్వం దక్కాలి. ఇలాంటి విషయాల్లో మౌనంగా ఉండటం సరైన పద్ధతి కాదు. మనోజ్ కుమార్ తన పోస్ట్‌ను ముగించాడు.

# సమంతతో వర్క్ చేయడం చాలా ఈజీ


## - బాలీవుడ్ నటుడు

సమంత అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో సమంత సరసన బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య నటిస్తున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో ఆమెతో కలిసి వర్క్ చేయడం గురించి మాట్లాడారు. "ఈ చిత్రంలో మా ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది. ఆమె దీనికి నిర్మాత అయినప్పటికీ సెట్‌లో ఎప్పుడూ నటిగానే వ్యవహరిస్తారు. దీని షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇంకా చాలా ఉంది. సమంతతో వర్క్ చేయడం చాలా సులభం. ఈ సినిమా టీమ్‌ను ఎప్పటికీ మర్చిపోలేను" అని గుల్షన్ తెలిపారు. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై 'మా ఇంటి బంగారం' రూపొందుతోంది. 'ఓ బేబీ' విజయం తర్వాత నందిని



రెడ్డి- సమంత కలయికలో వస్తున్న చిత్రమిది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో సమంత మునుపెన్నడూ చూడని లుక్‌లో కనిపించనుందని చిత్రవర్గాలు తెలిపాయి.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,డిసెంబర్,24.2025



# గుర్తు తెలియని వాహనం ఢీకొని...

## శిరిగిరిపాడు అటవీశాఖ చెక్ పోస్టు వద్ద పెద్దపులి మృతి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 23**

పల్నాడు జిల్లా లోని వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు వద్ద అటవీశాఖ చెక్ పోస్ట్ సమీపంలోని దావుపల్లి వద్ద మంగళవారం ఉదయం 6,7గంటల మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొని పెద్దపులి మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకొని పెద్ద పులి మృతిపై విచారణ చేపట్టారు.

# 26.48కోట్ల రూ.ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం : దొడ్డా చంద్రశేఖరరావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 23**

మాచర్ల నియోజకవర్గంలో 26.48కోట్ల రూ.ల నిధులతో కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదుగా బుధవారం చేపట్టబోతున్నట్లు మాచర్ల పట్టణ మాల మహానాడు, 25వ వార్డు అధ్యక్షులు దొడ్డా చంద్రశేఖరరావు అలియాస్ దొడ్డా చందు తెలియజేశారు.

# రాజంపేట ను జిల్లాగా చేయాలి లేదా ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను కడప జిల్లాలో కొనసాగించాలని టిడిపి పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులకు వినతి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 23: రాజంపేటను జిల్లాగా**

చేయాలని లేదా ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని రాజంపేట టిడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు. మంగళగిరిలో మంగళవారం పల్లా శ్రీనివాసులు కలిసి వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు కడపకు దగ్గరగా ఉన్నాయన్నారు .ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు కడపకు దగ్గరగా ఉండటం వల్ల ప్రజలకు పరిపాలన పరంగా అనుకూలంగా ఉంటుందన్నారు. ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను రాయచోటిలో కలపడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటానన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం రాజంపేటను జిల్లాగా చేయడం లేదా ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని కోరారు

# జమ్మలమడక గ్రామంలో టిడిపి-వైసిపి వర్గాల మధ్య ఘర్షణ పలువురికి గాయాలు, కేసు నమోదు





**జనసముద్రంన్యూస్, మాచర్ల మండలం, రూరల్, డిసెంబర్ 23**

పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని రూరల్ గ్రామమైన జమ్మలమడక లో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.

ఈ ఘటన లో పలువురికి గాయాలు కాగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు.. ఇటీవల గ్రామం లోని రైతు భరోసా కేంద్రం వద్ద టిడిపి పార్టీకి చెందిన దుర్గంపూడి అంజిరెడ్డి, వైసీపీ పార్టీ కి చెందిన గంటా నాగిరెడ్డి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటనలో గంటా నాగిరెడ్డి కింద పడిపోవడంతో, ఇరువర్గాలపై పోలీస్ స్టేషన్‌లో బైండోవర్ కేసులు నమోదయ్యాయి.

ఈ నేపథ్యంలో.. గంటా నాగిరెడ్డి తరపు బంధువులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తిప్పారెడ్డి గోపాల్ రెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, తిప్పారెడ్డి పోల్ రెడ్డి, గాదె హరినాథ్ రెడ్డి కలిసి మంగళవారం దుర్గంపూడి అంజిరెడ్డి పై దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో దుర్గంపూడి అంజిరెడ్డి కి తీవ్ర గాయాలు కాగా, అలాగే గాదె హరినాథ్ రెడ్డి కి కూడా గాయాలయ్యాయి.

గాయపడిన వారిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మాచర్ల రూరల్ ఎస్సై సంధ్యారాణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రశాంతమైన గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విశాఖ కార్మికోద్యమాల సారధి సిఐటియు

## ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,డిసెంబర్24,**

పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న విశాఖ జిల్లాలో కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమాలకు సిఐటియు సారధిగా నిలిచిందని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్ స్టాప్ వద్ద విశాఖ కార్మికోద్యమాలు, జాతీయోద్యమ పోరాటాలతో కూడిన నాయకులు చిత్రాలు, దేశంలో రైంతాంగ పోరాటానికి విశాఖ కార్మికవర్గం సంఘీభావంగా నిర్వహించిన సభలు, కార్మిక హక్కులకు భంగం కలిగించే ప్రభుత్వ విధానాలతో కూడిన చిత్రాలను ఎగ్జిబిషన్గా ఏర్పాటు చేసారు. ఈ ఎగ్జిబిషన్ ను ఆర్.కె.ఎస్.వి.కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన 55ఏళ్ళ కాలంలో విశాఖలో జరిపి కార్మికోద్యమాల చరిత్రను తెలియజేసే విధంగా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. ఈ నెల 31 నుండి జనవరి 4వరకు సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు విశాఖలో జరుగుతున్న నేపథ్యంలో ఈ ఫోటో ఎగ్జిబిషన్ను అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా ఏర్పాటు చేసిందన్నారు. ఈ నెల 27 నుండి జనవరి 2వరకు శ్రామిక ఉత్సవ్ పేరుతో ఆర్.కె.బీచ్లో ఉన్న ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో సాంస్కృతిక కళా ప్రదర్శనలు, సైన్సు ఎగ్జిబిషన్, ఫోటో ఎగ్జిబిషన్, షార్ట్ ఫిల్మ్, సాహిత్య, పుస్తక ప్రదర్శన వంటివి జరుగుతున్నాయన్నారు. దీనికి వివిధ సినీ దర్శకులు, నిర్మాతలు, ప్రముఖులు ముఖ్యులుగా హాజరవుతున్నారని తెలిపారు. జనవరి 4వ తేదీన వేలాదిమంది కార్మిక కుటుంబాలతో ప్రదర్శన, బహిరంగ



నిర్వహిస్తున్నామన్నారు. 27 నుండి జనవరి 4 వరకు జరిగే కార్మిక జాతరలో కార్మికహక్కుల రక్షణ, ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ కోసం, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహించిన పోరాటాలను సమీక్షించి రాబోయే మూడేళ్ళలో కార్మికవర్గ ఐక్య పోరాటాలకురూపకల్పన చేయబోతున్నట్లు స్పష్టంచేసారు. ఈ మహాసభలు కార్మికులు, ప్రజలు, విద్యార్థులు, మహిళలు, యువతీ, యువకులు, కవులు, కళాకారులు, మేధావులు, అభ్యుదయవాదులు, వామపక్ష అభిమానులు, మధ్యతరగతి ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ ఎగ్జిబిషన్లో సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి. వెంకటరావు, కోశాధికారి ఎం.సి.హెచ్. అప్పడు, సిఐటియు జిల్లా నాయకులు ఎ. సీతాలక్ష్మి, పి.ఎస్. నారాయణ, కె. కుమారి, అనపర్తి అప్పారావు, పీతల అప్పారావు,ఎ.సింహాచలం,జె.ఆర్.నాయుడు,సత్యన్నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కి సిద్ధం కండి : ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వెలుగూరి రాధాకృష్ణ మూర్తి కార్మికులకు పిలుపు

- లేబర్ కోడ్స్ రద్దు చేయండి
- బలవంత పనిగంటల దినాన్ని విరమించుకోవాలి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, డిసెంబర్ 23:**

నర్సరావుపేటపట్టణంలోనిఏఐటీయుసీకార్యాలయం లో మంగళవారం జరిగిన సమావేశంలో వెలుగూరి రాధా కృష్ణమూర్తి మాట్లాడుతూ..

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా కార్మిక చట్టాన్నిరద్దుచేసి..లేబర్ కోడ్ లను తీసుకురావటాన్ని ఏఐటీయూసీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అదేవిధంగా12 గంటల పని దినాలను పెంచడాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని, కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని, ఫిబ్రవరిలో జరిగే దేశవ్యాప్త సార్వత్ర సమ్మెకు కార్మికులు, కార్మిక సంఘాలన్ని సిద్ధం కావాలని, అదేవిధంగా విశాఖ



స్టీల్ ప్లాంట్ ని పరిరక్షించేందుకు కలిసికట్టుగా పోరాటాలు కొనసాగించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపద మొత్తాన్నిఆదానిఅంబానీలకి తాకట్టు పెడుతున్నారని, అదేవిధంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తాన్ని అమ్ముతూ ప్రైవేటు వ్యక్తులకి ఊడిగం చేస్తున్నారని, ఒకప్పుడు బ్యాంకులను జాతీయకరం చేస్తే ఇప్పుడు ప్రైవేట్ పరం చేస్తున్నారని ఉద్యోగ భద్రత లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధమవుతామని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, కోయ శీను తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న అమరావతిలో జరుగనున్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ..

## కార్యక్రమానికి భారీగా తరలిరావాలి: కార్యక్రమం మాచర్ల టౌన్ ఇంచార్జ్ నారు శ్రీనివాస్ రెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల పట్టణం, డిసెంబర్ 23**

భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ ఈ నెల 25న ఆంధ్రుల రాజధాని అమరావతిలో ఘనంగా, కనుల పండుగగా జరగనున్నదని ఈ కార్యక్రమ మాచర్ల టౌన్ ఇంచార్జ్ నారు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఈ చారిత్రక కార్యక్రమానికి కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

మంగళవారం మాచర్ల పట్టణం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో టౌన్ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. భారతదేశ హెూంశాఖా మంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ జరగనుందని వెల్లడించారు.

భారతదేశ అభివృద్ధికి అటల్ బిహారీ వాజ్ పేయి వేసిన బలమైన పునాదులపై, నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానానికి ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. అటల్-మోడీ ఇద్దరూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి, దేశంలో పేదరికాన్ని గణనీయంగా తగ్గించారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నేత పోకూరి కాశీపతి మాట్లాడుతూ.. ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన అటల్%-%మోడీ సుపరిపాలన బస్సు యాత్ర అద్భుత విజయాన్ని సాధించిందన్నారు. ఈ యాత్ర ముగింపు కూడా ఈ నెల 25న జరగనుండగా, అనంతరం అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మరో సీనియర్ నేత బొగ్గవరపు మస్తాన్‌రావు మాట్లాడుతూ.. ఈ చారిత్రక ఘట్టానికి వేలాదిమంది హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్ , ఉపాధ్యక్షులు మారం వంశి, కోట శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పండుగ శోభ.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి డిసెంబర్.23.**

గుడ్లవల్లేరు పల్లెల్లో పెద పండుగ సందడి నెలకొంది. ఈ కోలాహల సందడి ధనుర్మాసం ఆరంభం నుంచే ప్రారంభమైంది. హరిదాసులు, డూడూ బసవన్నలు, ఇంటి ముంగిళ్లలో మహిళలు, యువతులు, బాలికలు వేసే రంగ వల్లులు, ఇంటి గూటికి చేరుతున్న ధాన్యపు రాశులు, పందేలకు కోళ్లను సిద్ధం చేస్తున్న పందెపు రాయుళ్లతో గ్రామీణ ప్రాంతాలుసందడివాతావరణంతో కళకళలాడుతున్నాయి. ఇది సంక్రాంతి వరకు నెల రోజుల వరకు కొనసాగుతుంది. ఈ పల్లెల నుంచి వెళ్లి...వివిధ దేశాలు, రాష్ట్రాలు, పట్టణాల్లో స్థిరపడి పనుల ఒత్తిళ్లతో సతమతమయ్యే వారందరితో పాటు కొత్త అల్లుళ్లతో సహ పల్లెల్లో జరిగే సంక్రాంతికి వచ్చేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు.

సంస్కతీ సాంప్రదాలకు ప్రతీకగా.మకర సంక్రాంతి తెలుగు సంస్కతీ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఆ పెద పండుగకు పల్లె సీమలు ముస్తాబవుతున్నాయి. దీనికి నెల రోజుల ముందు నుంచే శ్రీ మహా విష్ణువుకు అత్యంత ప్రీతి పాత్రమైన ధనుర్మాసం ఆరంభమైంది. దీనినే నెలగంట పట్టారని గ్రామాల్లో



అంటూ...ఉంటారు. ఈ రోజుల్లో పల్లె ప్రాంతాల్లో ఆధ్యాత్మికతతో పాటు తెలుగు సంప్రదాయాలు పల్లెలకు నూతన వన్నె తెచ్చాయి. తెల్లవారుజామున ఇంటి ముంగిట ఆడ పడచులు వేసే రంగవల్లుల్లో... హరిదాసులు హరిలో రంగం హరిఅనేలోగానే... డూడూ బసవన్నల మేళతాళాలతో విన్యాసాలు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి.

సంప్రదాయ పిండి వంటలకు అవసరమయ్యే ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటున్న సందళ్లతో గహిణులు ఉవ్విళూరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి లోగిలి పిండి వంటల తయారీలతో సందడిగా మారనుంది. దేశ విదేశాల నుంచి వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులకు తెలుగు సంప్రదాయ వంటకాలైన నేతి అరిసెలు, కజ్జి కాయలు, సున్నుండలు, జంతికలు, గవ్వలు, పోకుండలు వంటి తయారీలకు ప్రణాళికలను ఇప్పట్నించే సిద్ధం చేస్తున్న సందడి వాతావరణం నెలకొంది. ఎన్నో ప్రకతి వైపరిత్యాలను ఎదుర్కొని గూటికి చేరుతున్న పంటలతో పాటు సంక్రాంతికి పందెం కోళ్లను పందేల కోసం పందెపురాయుళ్ల సిద్ధం చేసుకుంటున్నారు. కోళ్లను జీడిపప్పు, బాదం పప్పు వంటి పౌష్టికాహారంతో మేపి తయారు చేస్తున్నారు.

పల్లె కుటుంబాల్లో నూతనోత్సాహం...

పంటలు చేతికి అందటంతో సంక్రాంతిని మరింత ఉత్సాహంగా జరుపుకునేందుకు పల్లె ప్రజలు సన్నిద్ధమవుతున్నారు. పెద పండుగ కోసం నూతన వస్త్రాలు కొనుగోలు చేసుకోవటంతో పాటు ఇంటి లోగిళ్లను సర్వాంగ సుందరంగా అలంకరించి ముస్తాబు చేస్తున్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల్లో నివసించే తెలుగు ప్రజలు ఖచ్చితంగా స్వగ్రామానికి రావటం అనేది ఏళ్ల తరబడి ఆనవాయితీగా మారిపోయింది. ఇప్పటికే విమాన, రైలు, బస్ టికెట్లను బుక్ చేసుకుంటున్నారు. స్వగ్రామానికి రావడానికి ఏర్పాట్లలో బిజీబిజీగా మారిపోయారు.

# సీపీఐ 100 ఏళ్లు: ప్రజల పక్షాన పోరాటానికి మళ్లీ సమరం

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 23 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం గోవిందం పల్లి పంచాయతీ చెన్నకేశవ దేవాలయం దగ్గర జిల్లా పార్టీ కార్యదర్శి పి మహేష్ జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి అంగ రంగ వైభవంగా పండుగల చేసుకోవడం జరిగినది. చిన్న ఓరంపాడు సబ్ స్టేషన్ పక్కన జెండాను పోకూరి మురళి ఎగరవేయడం జరిగినది. కొర్లకుంట సబ్ స్టేషన్ పక్కన మండల పార్టీ కార్యదర్శి చింతల పూరి నాగమ్మ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సహాయ కార్యదర్శి పండుగోల మని. నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పోకూరి మురళి. ఎం గంగాధర్. దార్ల రాజశేఖర్. వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి ఎం జయరామయ్య పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం ఈ దేశంలో కార్మిక, రైతు, పేద ప్రజల హక్కుల కోసం సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలను ప్రజల ముందుకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో గాంధీ పేరును తొలగించే ప్రయత్నం దేశ చరిత్రకు, ప్రజాస్వామ్యానికి ద్రోహమని, రామ్ అనే పేరుతో రామ్ అనే అక్షరాన్ని ప్రయోగించి జాతి పిత మహాత్మా గాంధీని అవమానించడమేనని పేర్కొన్నారు.



నరేంద్ర మోడీ రోజురోజుకు తన యొక్క ఉన్మాద చర్యలు తెచ్చి మీరు పోతున్నాయని, ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.125 రోజుల పని కల్పన పేరుతో ప్రకటనలు చేస్తూనే, బడ్జెట్‌లో కేంద్ర వాటాను తగ్గించి రాష్ట్రాలపై భారాన్ని మోపడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయని, నిరుద్యోగ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని తెలిపారు. దాదాపు 20 లక్షల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడటం ఆర్థిక వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

అవినీతిని అరికడతానని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేడు అవినీతిపెరుగుదలకుకారణమవుతోందని మండిపడ్డారు. ఆ అప్పులు ఎవరు కట్టాలని ప్రశ్నించారు. ఆ అప్పులు ఎవరు కట్టాలని 141 కోట్ల జనం ఉంటే ఒక్కొక్కరిపై 1,43,000 భారం వేశారని ఒక్కొక్క తలకాయ పైన అప్పు చేశారని అన్నారు. ఇదేనా మీరు సాధించిన 12 సంవత్సరాల ప్రగతి అని ప్రశ్నించారు.రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ విధానాలకు భజన చేస్తూ, ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ అవినీతి మూడు పువ్వులు ఆరుకాయలుగా విరజింప చేస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీపేరుతోప్రైవేటీకరించడందుర్మార్గమని పేర్కొన్నారు. కాలేజీలకు వందల కోట్ల నిధులు, వేల ఎకరాల భూములు, సౌకర్యాలు కట్టబెట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ప్రజలపై భారమేనని అన్నారు.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలుప్రజలజీవితాలపైతీవ్రప్రభావంచూపుతున్నాయని విమర్శించారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, ధరల పెరుగుదలపై కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి పి మహేష్ గారు కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచి జనవరి 18న చలో ఖమ్మం కార్యక్రమం గురించి వివరించడం జరిగినది

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ సహాయ కార్యదర్శి దార్ల సుధాకర్. దళిత హక్కుల పోరాట సమితి నాయకులు దార్ల నాగేశ్వరరావు. మహిళా సమైక్య రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి మరస కృష్ణవేణి. రైల్వే కోడూరు మండల సహాయ కార్యదర్శి గంగాపూర్ తేజ్ కుమార్.ఏపీఎండిసిఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మణికంఠ.ఎం రోజమ్మ. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే వెంకటరమణ. ఎర్రగుంట కోట గ్రామ శాఖ కార్యదర్శి కటారి గోపాల్ .హా జాబి.

## ఎస్ కే స్పోర్ట్స్ అకాడమీ.. "విద్యార్థులు".. బరిలోకి దిగితే పథకాలు తమ సొంతం..!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
డిసెంబర్ 23 జనసముద్రం న్యూస్




అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎస్కే స్పోర్ట్స్ వారు ఈ నెల 21 వ తేదీ న తిరుపతి ఎస్ వి ఆర్ట్స్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ లొ ఇంటర్ స్కూల్ తైక్వాండో పోటీలు నిర్వహించారు ఇందులో రైల్వే కోడూరు లోని నారాయణ , విస్డం, విక్టరీ స్కూల్ స్ విద్యార్థులు యస్ కే స్పోర్ట్స్ అకాడమీ లొ శిక్షణ తీసుకుంటూ తమ ప్రతిభ చాటుకున్నరూ వారిలో జయ దేవ్,హేమేశ్వర్, మోనిష్, జయ దేవ్, సైఫుల, నిశిత, పవన్, రోషన్ కుమార్ రెడ్డి, మనోజ్, సులేం, మస్తాన్, ప్రభాస్, శశాంక్, కార్తికేయ, మెగా హర్ష, శ్రావ్య, శశాంక్, చందన బంగారు పతకాలు మరియు సాయి రోసిత, యశో వర్ధన్ వెండి పతకాలు సాధించారు అని కోచ్ ఎస్ కె మౌలా వారిని అభినందించారు.

## దిన్నే పాడు గ్రామంలో టిడిపి నాయకులు ఆదేశాలతో వీధిలైట్ల మరమ్మత్తు కార్యక్రమం




అక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23

లక్కిరెడ్డిపల్లి మండలం దున్నిపాడు గ్రామంలో వీధిలైట్లు వెలగక రాత్రి సమయాలలో ఇబ్బంది పడుతున్న ప్రజలు దీన్నే పాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు ఓబులేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన నాయకుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సంకారపు జయరామ్, టిడిపి మండల అధ్యక్షులు మదనమోహన్ ఆదేశాల మేరకు దీన్నే పాడు గ్రామంలో వీధిలైట్లను ఓబులేసు మరమ్మత్తులు చేయించాడు

## నారాయణ విద్యాసంస్థల్లో ఘనంగా కిసాన్ దివాస్ వేడుకలు

జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:23




తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో దేశానికి అవసరమైన ఆహారాన్ని పండిస్తూ వెన్నుముకలా నిలిచే రైతులను గౌరవించే ఉద్దేశంతో నారాయణ విద్యాసంస్థల్లో ఏజీఎం అలీషా ఆధ్వర్యంలో కిసాన్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా చిన్నారి పిల్లలు రైతులు, పల్లెటూరి అమ్మాయిల వేషధారణలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం పిల్లలను బస్సులో సమీపంలోని పొలాలకు తీసుకెళ్లి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడించే అవకాశం కల్పించారు. వ్యవసాయంలో రైతులు పడే కష్టాలు, దేశానికి వారు అందిస్తున్న అమూల్యమైన సేవల గురించి ప్రిన్సిపాల్ నందకుమార్ పిల్లలకు చక్కగా వివరించారు.
తదుపరి ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి పాల్గొన్న పిల్లలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేదసార ప్రబోధనతో ట్రూత్ వివేకామృతం వార్షికోత్సవాల నాల్గవ రోజు



జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:23

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాల నాల్గవ రోజు మంగళవారం ఉదయం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ట్రూత్ వివేకామృతం సాధకులు నృత్యగీతికలు, మేళతాళాలు, హర్షధ్వనుల నడుమ గురువైన శ్రీ వివేకానందని వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శ్రీ వివేకానందమహర్షులు ఉపదేశించిన మాండూక్యోపనిషత్‌లోని ముఖ్యమైన శ్లోకాలు,వాటి అంతరార్థాలను సవివరంగా ప్రబోధించారు. వేదసారాంశాలను విశదీకరిస్తూ, మాధవుడు మానవుడిగా భూతలానికి వచ్చి మళ్లీ మానవుడు మాధవుడిగా ఆదిపురుషుడిగా లోకానికి మార్గదర్శనం చేసిన మన యదార్థ రామాయణ తత్త్వాన్ని శిష్యులకు వివరించారు. ఈ ఆధ్యాత్మిక సుజ్ఞాన కార్యక్రమానికి భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఆస్ట్రేలియా, అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల నుండి కూడా సాధకులు హాజరై సుజ్ఞానాన్ని అవగాహన చేసుకుంటున్నారు. మన సనాతన సాంప్రదాయ వారసులైన ప్రతి భారతీయుడూ ఈ సుజ్ఞానాన్ని నేర్చుకోవాలని శ్రీ వివేకానంద పిలుపునిచ్చారు.

## మాచర్ల టు కర్నూలు బస్ సర్వీసు నేటి నుండి తిరిగి ప్రారంభం : డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 23




మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి

మాచర్ల టు కర్నూలు కి నేడు అనగా 24.12.2025 నుండి బస్ సర్వీసు (అల్ట్రా డీలక్స్) ను తిరిగి ప్రారంభిస్తున్నామని మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు. ఈ బస్ మాచర్ల నుండి ప్రతి రోజూ ఉదయం 6గంటలకు బయలుదేరి కర్నూలు 12.30ని.లకి చేరుకుంటుందని, తిరిగి మళ్లీ కర్నూలు నుండి మాచర్ల కు 1.15ని.లకు బయలుదేరుతుందని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు.
ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్టీసీ అభివృద్ధి కి దోహదపడాలని డిపో మేనేజర్ కోరారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేద్దాం - క్షేమంగా గమ్యాన్ని చేరుదాం.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును కొనసాగించాలి.సిపిఐ డిమాండ్.





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 23 ద్వారకాతిరుమల.

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరుని మార్పు చేయడాని నిరసిస్తూ ద్వారకాతిరుమల మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ద్వారకాతిరుమల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాహశీల్దార్ మహాలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు, యడ్లపల్లి రమేష్, దశరథ రామయ్య, కొత్తపల్లి నాగరాజు, ఉండి నాగరాజు, ఎడ్లపల్లి సుబ్బారావు, ఉండి దుర్గారావు, కుంచె నాగేంద్ర, స్వప్న, రామారావు, గుదే ఆశీర్వాదం, ఏపూరి వెంకన్న, ఏపూరి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనవాని కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

టి. నర్సాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం ప్రజా పిర్యాదులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలనుప్రత్యక్షంగాఎమ్మెల్యేదృష్టికితీసుకువచ్చారు.
జనవాణి కార్యక్రమానికి విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముందుగా రుద్రకోట రాజుగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
అనంతరం టి. నర్సాపురంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని, అక్కడి నుంచి ర్యాలీగా జనవాణి వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.
వేదికపైకి చేరుకున్న అనంతరం ఎమ్మెల్యే ప్రజల నుంచి వచ్చిన వివిధ అంశాలపై అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులను వెంటనే అప్రమత్తం





చేసి, సమస్యలపై లోతుగా చర్చించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి పిర్యాదుకు స్పష్టమైన కాలపరిమితితో కూడిననాణ్యమైనపరిష్కారం చూపాలని అధికారులను ఎమ్మెల్యే ఖచ్చితంగా ఆదేశించారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,**
"ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన బాధ్యత. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. జనవాణి వేదిక ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా ఉండాలి" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గండమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు,పూనెం ఆదిత్య, టీడీపీ రాష్ట్ర నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జైవరపు శ్రీరామ్మూర్తి, జెడ్ల సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణ గౌడ్, నెల్లూరి వెంకట చలపతిరావు, పిన్నమనేని మధు, ఆచంట సూర్యనారాయణ, నాలి చక్రవర్తి, కంప సాటి రమేష్, నవీన్, పి. మధు
మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కూటమిపాలనలో అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్వలేక పోతుంది

### గాజుల ఖాదర్ బాషా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి.

రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23

వైసీపీ నాయకుల వక్ర బుద్ధి మారడం లేదని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.
మంగళవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...
రైతుల ఆదాయం పెంచేందుకు అనేక రాయితీలు చంద్రబాబు నాయుడు ఇస్తున్నారని ఉద్యానవన పంటలు కూడా కళకళలాడేలా ముఖ్యమంత్రి చేస్తున్నారని ఈరోజు రైతులు చంద్రబాబు నాయుడు పరిపాలనలో సంతోషంగా ఉన్నారని అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికే వారి ఖాతాల్లో రెండు విడతల్లో ఒక్కొక్కరికి 14 వేల రూపాయలు జమ అయ్యాయని తెలిపారు గతంలో వైసీపీ ప్రభుత్వంలో హత్య రాజకీయాలు కక్ష సాధింపులతో రైతులు



నష్టపోయారని చెప్పారు రైతుల ఆత్మహత్యల్లో చూస్తే వైసీపీ ప్రభుత్వంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేదని ఇప్పుడు రైతులు హాయిగా నిద్రపోతున్నారని చెప్పారు దేశంలో ఉన్న రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్ర మొదటి స్థానంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కానీవైసిపి నాయకులు అభివృద్ధికి సహకరించాలి కానీ రోడ్లెక్కి నానా చేష్టలు చేస్తున్నారని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు మెడికల్ కాలేజీల విషయంపై కూడా వైసిపి రాద్ధాంతం చేస్తుందని వైసిపి కోటి సంతకాల సేకరణ ఒక బూటకమని ఐదు కోట్ల మందిలో కోటి మంది సంతకాలు చేశారంటే నమ్మశక్యము కాదని వారి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని చెప్పారు ఇప్పటికే హైకోర్టు పిపిపి విధానాన్ని సమర్పించడం జరిగిందని తెలిపారు
ఈ సమావేశంలో సంబేపల్లి మండల అధ్యక్షుడు శివారెడ్డి జయరాం రెడ్డి సాంబశివరెడ్డి వెంకటరెడ్డి రమణారెడ్డి రోఫా కాసిం తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి ఎంపీ పురందేశ్వరి.



జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా డిసెంబర్ 23 ద్వారకాతిరుమల.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధిసాధ్యమని ఎంపీ అన్నారు.గోపాలపురంనియోజకవర్గంలోనిద్వారకాతిరుమల మండలం వెంకటకృష్ణాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం సుమారు రూ. 80 లక్షల నిధులతో పలు రహదారులు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజలకు అవసరమైనఅన్నిమౌలిక సదుపాయాలు రహదారులు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.
రూ. 23 లక్షల వ్యయంతో మండలపరిషత్ నిధులు నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు , రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు , సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు , అద్దంకి రామచంద్రశేఖర్ , మాసిరెడ్డి హరిబాబు, అక్కిశెట్టి సుధాకర్ ,సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ , దేవరపల్లి వీరస్వామి చౌదరి,ఏపూరి దాలయ్య , మల్లిపెద్ది వెంకటేశ్వరరావు , మొగతడకల లక్ష్మీ రమణ, మొగతడకల శ్రీనివాసరావుజడ్పిటిసి శామ్యూల్ గారు,గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షు ఇమ్మడి రత్నాజీ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , నాదెళ్ల వేణు , నాదెళ్ల సురేంద్ర , మండల పార్టీ ఉపాధ్యక్షులు గురజాల చంద్రరావు , ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మీదున్ రెడ్డి రాయచోటికి రాక

రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23

రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాయచోటి వైసిపి కార్యాలయంలోనికి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి ని రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా వైసీపీ శ్రేణులతో కలిపి స్వాగతం పలికారు
వీరబల్లిమండల అభివృద్ధిపై చర్చా వేదికగా మారింది.
వీరబల్లి మండలంలోని ప్రస్తుత ప్రజా సమస్యలను రాజేంద్రనాథ్ రెడ్డి గారు నేతల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీరు, సాగునీరు మరియు రోడ్ల మరమ్మతులపై చర్చించారు.



**ప్రజల పక్షాన వినతి:** మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన ఎంపీ మిథున్ రెడ్డి గారిని కోరారు.
కార్యకర్తల భద్రత స్థానికంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు.
రాజేంద్రనాథ్ రెడ్డి వివరించిన సమస్యలపై ఎంపీ మిథున్‌రెడ్డిమాజీఎమ్మెల్యేశ్రీకాంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.
ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగాఉంటామని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని వారు భరోసా ఇచ్చారు

## లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన చైర్మన్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23

లక్కిరెడ్డిపల్లె మండలం లో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్ పిల్లలను అడిగి భోజనం ఎలా ఉంది అని తెలుసుకున్నాడు అలాగే వండుతున్న విధానాన్ని పిల్లలకు వడ్డించే విధానాన్ని దగ్గరుండి పరిశీలించాడు పిల్లలకి అందాల్సిన పౌష్టికైరమైన ఆహారాన్ని బాధ్యత మన పైన ఉందని అక్కడున్న అధికారులకు తెలియజేశాడు

## జగనన్నను మళ్ళీ సీఎం చేద్దాం

### – మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార అహమ్మద్



జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 23:

వైయస్సార్సీపి శ్రేణులంతా కలసికట్టుగా పనిచేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా చేసి ప్రజలకు మంచి పాలన అందించేందుకు కృషి చేయాలని నిమ్మనపల్లి పర్యటనలో పార్టీ శ్రేణులకు నిసార్ అహ్మద్ పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డ్ మెంబర్ మొదలుకొని ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ మరియు ఎంపీపీ లను గెలుచుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా కష్టపడాలని కోరురారు.

# కొట్టం. శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి

## కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబం





**ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్, 23**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె హరిజనవాడ, నివాసులు మరియు వాస్తవ్యులు కొట్టం. శ్రీనివాసులు తీవ్ర అనారోగ్యంతో పాపిరెడ్డి పల్లె వారి నివాసంలో 23.12.2025 మంగళవారం మరణించారు

వివరాలలోకి వెళితే గ్రామంలోని మంచితనానికి మారుపేరుగా సౌమ్యుడు , గ్రామములో అందరితో ఆప్యాయతగా పలకరించే కొట్టం శ్రీనివాసులు, కొట్టం. బుజ్జమ్మ, దంపతులు ఒక అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలకు జన్మ నందించి ముగ్గురిని పట్టభద్రులుగా చదివించి పిల్లలు ముగ్గురు ప్రైవేట్ విద్యాలయ పాఠశాల ల లో పనిచేస్తూ పిల్లల ద్వారా వస్తున్న కొద్దిపాటి జీత భత్యాలతో జీవనం కొనసాగిస్తూ ఎంతోమంది హృదయాలలో మంచికి మారుపేరుగా గ్రామం అందరూ మేచ్చే విధంగా జీవనం కొనసాగించిన కొట్టం శ్రీనివాసులు, కొట్టం. బుజ్జమ్మ దంపతులు, కొట్టం శ్రీనివాసులు మరణించడంతో వారి శ్రీమతి ధర్మపత్ని కొట్టం. బుజ్జమ్మ, ముగ్గురు పిల్లలు కుటుంబ పెద్ద ను కోల్పోవడం జరిగిందని కొట్టం శ్రీనివాసులు భౌతిక కాయానీ కి నివాళులర్పించిన గ్రామస్తులు మా కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామములోని ప్రతి ఒక్కరు కన్నీటి బొట్టుతో తెలిపారు

24/12/2025 బుధవారం అంత్యక్రియలు జరుగుతాయని కొట్టం. శ్రీనివాసులు తనయుడు కొట్టం. నవీన్ కుమార్ , కుమార్తెలు, కొట్టం. రూప, కొట్టం. అనిత, మరియు కొట్టం శ్రీనివాసులు సోదరి లు వలిమి. నరసమ్మ, బావ వ. జనార్ధన్, సోదరి పద్మావతి, అన్న కొట్టం రామచంద్రయ్య తెలిపారు

# ఐసిఎఫ్ఏఐ టెక్ హైదరాబాద్ అంతర్జాతీయ సదస్సు

**- సంస్థలోని బహుళశాఖీయ పరిశోధనా సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.**

**- అంతర్జాతీయ అనుసంధానంపై సంస్థదృష్టికి అనుగుణంగా ఉంది.**







**శంకర్ పల్లి (జనసముద్రం న్యూస్ , డిసెంబర్23)**

ఐసిఎఫ్ఏఐ టెక్ హైదరాబాద్ అంతర్జాతీయ సదస్సు కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌లో అభివృద్ధులు ఐసిఏసిఐఎంఎల్ -2026 నిర్వహణను ప్రకటించింది. ఈ సదస్సు మార్చి 26-27, 2026 తేదీల్లో హైదరాబాద్‌లోని ఐసిఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఐఎఫ్హెచ్ఈ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో జరగనుంది. ఈ సందర్భంగా ఐఎఫ్హెచ్ఈ ఉపకులపతి ఇన్‌చార్జ్ ప్రొ. టి. కోటి రెడ్డి మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నాణ్యమైన పరిశోధన, ఆవిష్కరణలు, అంతర్జాతీయ అకాడెమిక్ సహకారాన్ని ప్రోత్సహించాలనే విశ్వవిద్యాలయ దృఢ సంకల్పానికి ఈ సదస్సు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఐఎఫ్హెచ్ఈ రిజిస్ట్రార్ డా. ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతూ, ఐసిఏసిఐఎంఎల్ -2026 సదస్సు అకాడెమిక్ అద్భుతత, బలమైన పరిశోధనా పరిపాలన, అంతర్జాతీయ అనుసంధానంపై సంస్థ దృష్టికి అనుగుణంగా ఉందని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా ఐఎఫ్హెచ్ఈ యొక్క శాస్త్రీయ ప్రతిష్ఠ, గ్లోబల్ స్థాయి భాగస్వామ్యం మరింత పెరుగుతుందని ఆమె తెలిపారు. ఐసిఎఫ్ఏఐ టెక్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ. కె. ఎల్. నారాయణ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్‌చెయిన్ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇది సంస్థలోని బహుళశాఖీయ పరిశోధనా సంస్కృతిని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. కీ నోట్ ప్రసంగాలు, సాంకేతిక పత్రాల ప్రజెంటేషన్లు మరియు ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అకాడెమిషియన్లు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, యువ శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రొఫెసర్-ఇన్‌చార్జ్ ప్రొ. సందీప్ కుమార్ పాండా మాట్లాడుతూ, ఐసిఏసిఐఎంఎల్ -2026లో జర్మనీ, ఇటలీ, యూఏఈ దేశాల నుంచి అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన నిపుణులు కీ నోట్ ఉపన్యాసాలు ఇవ్వనున్నారని తెలిపారు. అలాగే ఐఐటీ రూర్కీ, ఎన్ఐటి మేఘాలయ వంటి ప్రముఖ భారతీయ సంస్థలకు చెందిన విశిష్ట విద్యావేత్తలు కూడా ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు. సదస్సులోని అకాడెమిక్ కఠినత, ప్రచురణ అవకాశాలపై మాట్లాడిన డా. పి. పవన్ కుమార్, విభాగాధిపతి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఈ సదస్సు స్పష్టంగా నిర్వచించబడిన పత్రాల సమర్పణ, పీర్-రివ్యూ ప్రక్రియను అనుసరిస్తుందని వివరించారు. అత్యుత్తమ నాణ్యత గల ఎంపికైన పత్రాలను టేలర్ అండ్ ఫ్రాన్సిస్ సంస్థ, సిఆర్సి ప్రెస్ ముద్రణకిందప్రచురించనుందని,దీనివల్లపరిశోధనల కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, ప్రభావం లభిస్తుందని తెలిపారు.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. పి. రోహిణి మాట్లాడుతూ, ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఇంటెలిజెంట్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఐఓటి వంటి అత్యాధునిక రంగాలను కవర్ చేసే సాంకేతిక ట్రాక్‌లు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు ప్రారంభ దశ పరిశోధకులకు ఈ సదస్సు ద్వారా విలువైన అనుభవం, నెట్‌వర్కింగ్ అవకాశాలు, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# చెంచు(గిరిజనులు)లు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

**పుల్లల చెరువు,డిసెంబర్ 24 జనసముద్రం న్యూస్.**




చెంచు(గిరిజనులు)లు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎంపిడివో చక్రవర్తి,పిడివో ఆత్మా సత్యనారాయణ నాయుడు మాట్లాడుతూ, మండలం లోని చెంచు గిరిజనులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని స్త్రీ శక్తి భవనంలో మండలస్థాయి ఇంటర్ఫేస్ సమావేశం ఆసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. చెంచు గూడెలలో ఆసిస్ట్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నారని,అందరికి ఆధార్ కార్డులు,వాటి అప్డేట్ సర్వీసులు,కొత్త బియ్యం కార్డులు,ఉపాధి హామీ కార్డులు,కార్డులలో కుటుంబ సభ్యులను చెర్చడం,బ్యాంక్ అకౌంట్లు,ఓటు కార్డులు, పుట్టిన తేదీ సర్టిఫికెట్లు,మరణ ధ్రువీకరణ పత్రాలు పొందటం,సచివాలయసేవలుఉపయోగించుకోవడం వంటి విషయాలను వివరించారు ఎంఈవో వెంకట భాస్కర్ మాట్లాడుతూ, గిరిజనులకు విద్యాపరంగా ఉన్న అవకాశాలనుప్రీ మెట్రిక్ విద్య, పోస్ట్ మెట్రిక్ విద్య, అంబేద్కర్ ఓవర్సీస్ వంటి పథకాల ద్వారా విదేశాలలో విద్యావకాశాల ను వివరించారు.పీఎం జన్మన్ వంటి కేంద్ర పథకాల ద్వారా మౌలిక సదుపాయాలను పొందాలన్నారు.చెంచులు పివిటిజి తెగలలో ఉన్నారని వారు ఆర్థికంగా, విద్యాపరంగా సామాజికంగా ఎదగాలని,ప్రభుత్వ పథకాలకు ఆధార్ ముఖ్యమైనద ని,ఆంధ్రుఆధార్ పొంది తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,పెన్షన్ లు పొంది వారు ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.

ఏపీవో మోషే,ఏలీషా మాట్లాడుతూ,కొత్త జాబ్ కార్డులు జనవరి నుండి ఇప్పిస్తామని, చనిపోయిన వారిని డిలీట్ చేసి,కొత్త సభ్యులను కార్డులో చేర్చడం,ఉపాధిపనులను అందరికి అందుబాటులోకి తెస్తామని,అందరూసద్వినియోగంచేసుకోవాలన్నారు.

ఆర్.ఉమ్మడివారం విటీడీఏ ప్రెసిడెంట్ తాటి.

రమణయ్య మాటాడుతూ, చెంచు గూడెలలో బాల్య వివాహాలను అరికట్టి ఆదర్శ చెంచు సమాజ ఏర్పాటు దిశగా అభివృద్ధి చెందాలన్నారు.ఏపీఎం వెంకటయ్య మాట్లాడుతూ, గూడెలలో స్వయం ఉపాధి మహిళా సంఘాలు ఏర్పడాలని,పొదుపు సంఘాలలో చేరి,ప్రతి నెలా పొదుపు సరిగా కట్టుకోవాలన్నారు.ఆసిస్ట్ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,గత 30 సంవత్సరాల క్రితమే మర్రిపాలెంలో 120 గృహాలను నిర్మిచామని అప్పటినుండినిరంతరంచెంచులఅభివృద్ధికోసంపాటు పడుతుందన్నారు.ప్రభుత్వ వైద్యాధికారి శ్రీనాధ్ మాట్లాడుతూ,ఆసుపత్రులలో డెలివారీలు జరగాలని,ఆయుష్మాఅం,ఆరోగ్యశ్రీ కార్డు సేవలను వినియోగిం చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విటీడీఏ సభ్యులు,పొదుపు మహిళా సంఘాలు ఆసిస్ట్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎన్. హనుమంతరావు,ఎన్ రాజ్యలక్ష్మి,కె.శామ్యూల్,పి.పొలయ్య,బి.కాంలా నాయక్,బాల లక్ష్మీబాయ్,వెంకటేశం,లక్ష్మీ బాయి పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో రాజమండ్రి ఎంపీ

**జన సముద్రం న్యూస్**

**ఏలూరు జిల్లా డిసెంబర్ 23 ద్వారకాతిరుమల .**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మంగళవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు.

వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ తో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.

ఈవోఎన్ వి సత్యనారాయణ మూర్తి స్వామి వారిజ్ఞా పికను అందించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లా దేశ్ లో హిందువుల పై జరుగుతున్న మారణ హెూమాన్ని ఖండిస్తూ విహెచ్ పి ర్యాలీ







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 23:**

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి లో మంగళవారం సాయంత్రం విహెచ్ పి నేతలు బాంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న దాడులు, మారణ హెూమాన్ని ఖండిస్తూ పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక గొల్లపల్లి రింగ్ రోడ్డు నుండి, చిత్తూరు బస్టాండ్ వరకు సాగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

బంగ్లాదేశ్లో హిందువులను పాశవికంగా చంపుతూ. క్రూరాతి క్రూరంగా హింసిస్తున్నా రన్నారు. ఇటీవల దీపు అనే యువకుడ్ని చిత్ర హింసలకు గురిచేసి, సజీవంగా నిప్పు అంటించి చంపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు బ్యాగ్లాదేశ్ జరిగింది. రేపు భారత దేశంలో ఇలాంటి పరిస్థితి రాకుండదంటే హిందువులు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.

బంగ్లాదేశ్లో ఉన్న హిందువులను కాపాడండి. దీపు ఆత్మకు శాంతి కలగాలని నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరస్తూ ర్యాలీ నిర్వహించారు.

# స్క్రాప్ డంపింగ్ పై విచారణ జరిపిన పొల్యూషన్ అధికారులు





**ఏలూరు జిల్లా, పోలవరం మండలం,**

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24( ప్రతినిధి పోలవరం)**

పోలవరం మండలం స్థానిక కొత్త నూతన గూడెంలో నివాసాల మధ్య స్క్రాప్ పొల్యూషన్ వలన ఇబ్బందులు పడుతున్నామని నూతన గూడెం గ్రామానికి చెందిన కొణతాల దొరబాబు, సురేష్ లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు నుండి వచ్చిన పొల్యూషన్ అధికారులు మంగళవారం విచారణ జరిపారు. నూతన గూడెంలో స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్న రాంబాబు ఇంటి ఆవరణలో స్క్రాప్ డంపింగ్ కు సంబంధించిన ఇనప సామాన్లు, ప్లాస్టిక్, ఎలక్ట్రికల్ వైర్లు,రబ్బరు, టైర్లు, ఖాళీ మద్యం సీసాలు, అట్ట ముక్కలు తదితర వస్తువులను మంగళవారం పొల్యూషన్ అధికారులు పరిశీలించారు.

స్క్రాప్ డంపింగ్ పై ఫిర్యాదు చేసిన వారిని,చుట్టుప్రక్కల నివాసాలు ఉంటున్న వారిని విచారించి అభిప్రాయాలను సేకరించారు.

.స్క్రాప్ డంపింగ్ పై వచ్చిన ఫిర్యాదు మేరకు స్క్రాప్ డంపింగ్ లో నిల్వ చేస్తున్న వస్తువులవల్ల హానికరమైనవి ఏమైనా ఉన్నాయా, పర్యావరణ హాని కలుగుతుందా, స్క్రాప్ వ్యాపారానికి లైసెన్స్ ,ఇతర విషయాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి, వివరాలను ఉన్నత అధికారులకు అందజేయడం జరుగుతుందని పొల్యూషన్ ఏఈ లు సంధ్య, రమేష్ తెలిపారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# పోలేపల్లి ఎస్సీ పాఠశాల లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**దొనకొండ డిసెంబర్ 23 జనసముద్రం :**



మండలంలోని పోలేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాస్ క్రిస్మస్ ఆవిర్భవం ఏసుక్రీస్తు జనన మహిమ ఆయన ప్రేమ సందేశం మరియు మానవతా విలువలను ఆయన సందేశాత్మకంగా వివరించారు.

యేసు జననం ప్రపంచానికి శాంతి ప్రేమ సేవ అనే మౌలిక విలువలను అందించిందని జీసస్ పండుగ అసలు భావం ప్రేమ క్షమ భరోసా సమానత్వమని ఆయన స్పష్టం చేశారు విద్యార్థులు పాటలతో నృత్యాలతో అలరించారు. అనంతరం పాఠశాల లోని విద్యార్థులు అందరూ చక్కగా చదువు కొని ఉన్నత స్థాయి కి ఎదగాలని ఉపాధ్యాయిని పావని మేడమ్ ప్రేయర్ చేయడం జరిగింది. తదుపరి విద్యార్థులు తో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్తరపల్లిలో గ్రామ దేవత సవరమ్మ బారీ జాతర



**-నూట మూడు ఏళ్ల అనంతరం ఈ జాతర మహెూత్సవాలు.**

**-జాతర ఏర్పాట్లకు నిమగ్గం నిమగ్నంలో గ్రామస్తులు...**

**కుందుర్పి, డిసెంబర్ 23,జనసముద్రం న్యూస్ .**

మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో ప్రజల ఆరాధ్య దైవమైన ఆ గ్రామ దేవత సవరమ్మ ఆలయం వెలిసింది. ఈ క్రమంలోనే 2026 జనవరి 6 నుంచి 7 వరకు రెండు రోజులపాటు గ్రామ దేవత సవరమ్మ జాతర మహెూత్సవాలును నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామస్తులు సోమవారం తెలిపారు.

తద్వారా ఈ జాతర గత 103 ఏళ్ల అనంతరం గ్రామ దేవత జాతర మహెూత్సవాలు నిర్వహించడం పట్ల ఆ గ్రామస్తులు సంతోషం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సవరమ్మ దేవాలయం ఆవిర్భవించి వందేళ్లు గడిచిపోయింది అన్నారు. ఈ జాతర భారీ ఎత్తున నిర్వహణకు ఇప్పటినుంచే అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు అని తెలుస్తుంది. గ్రామంలో 3000 కలవని ఒక్కొక్క ఇంటికి 50 వేల రూపాయలు చొప్పున జాతర నిర్వహణ ఖర్చు చేయాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారని తెలిసింది. ఇలా గ్రామంలో అమ్మవారి జాతరను భారీ ఎత్తున విందు భోజనాలు ఏర్పాట్లకు సుమారు 15 కోట్లు దాకా వ్యయం ను వెచ్చించినట్టు ఆ గ్రామస్తులు పలువురు మనం సీనియర్ విలేకరితో వాపోయ్యారు. ఏది ఏమైనా ఈ జాతర 13 ఏళ్ల అనంతరం జరగడంతో ఈ జాతరను భారీ ఎత్తున కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహణను సంకల్పించినట్టు గ్రామస్తులు వివరించారు. గ్రామ దేవత సవరమ్మ జాతర మహెూత్సవాలను ఈ రెండు రోజుల పాటు విజయవంతం చేయాలని ఆ గ్రామస్తులు వేల సంఖ్యలో బందుగణంను భక్తులును కోరుతున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 26.48 కోట్ల రూ.ల నిధులతో మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు : చల్లా రాజా రత్నం






**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 23**

మాచర్ల నియోజకవర్గంలో 26.48కోట్ల రూ.ల నిధులతో కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను నర్సరావుపేటపార్లమెంట్సభ్యులులావుశ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదుగా బుధవారం చేపట్టబోతున్నట్లు మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం తెలియజేశారు.

# లైఫ్ టైంఅచివ్మెంట్ అవార్డ్స్ ఎంపికైన ఉడుముల దంపతులు




**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24 పుల్లలచెరువు:**

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 2025 సంవత్సరానికి గాను తిరుపతిలో నవయుగ హెల్త్ ఆర్గనైజేషన్ మరియు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ రంగంలో ఇస్తున్న లైఫ్ టైంఅచ్చివ్మెంట్ అవార్డ్స్ కు ఎంపికైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి మరియు ఆయన సతీమణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ జనరల్ సెక్రెటరీ ఉడుముల అరుణ రెడ్డి లు ఎంపికైనట్లు తెలిపారు

# అమరావతి లో ఊపందుకున్న నిర్మాణ పనులు : రొండి ఆంజినేయులు





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 23**

రాజధానిలోఎటుచూసినావేలమందికార్మికులు,వాహనాలు, యంత్రాలు, భారీ నిర్మాణ సామాగ్రి దర్శనమిస్తున్నాయి. రాజధాని సచివాలయం అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్స్, ట్రంక్ రోడ్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యదర్శిలు, ముఖ్య కార్యదర్శులు, జడ్జిలు, ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, అఖిల భారత సర్వీసు అధికారుల భవన సముదాయాల పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం లేఅవుట్లలో జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు సరిహద్దు రాళ్ళ ఏర్పాటు, రోడ్ల పనులు జరుగుతున్నాయి. ఏపీ ఎన్ఆర్టి, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు పనులు చురుగ్గా సాగుతున్నాయి అని వెల్దుర్తి మండల యూనిట్ ఇన్చార్జి రెండు ఆంజినేయులు తెలియజేశారు.

# కోరుట్ల నియోజకవర్గంలో పలు బాధిత కుటుంబీకులను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు



**జనసముద్రంన్యూస్,/కోరుట్ల నియోజకవర్గ ప్రతినిధి**

నియోజకవర్గం లోని కోరుట్ల మండలం జోగినపల్లి, ఐలాపుర్, మల్లాపూర్, మండలంలోని గుండంపల్లి గ్రామాల్లో ఇటీవల పలువురు మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి క ృషా?రావు ఆయా గ్రామాల్లో బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు.


ఐలాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి ముత్తయ్య తల్లి మారంపల్లినర్సు ఇటీవల మృతిచెందగా నర్సు కుటుంబన్ని పరామర్శించారు.


ఇదే మండలంలోని జోగినపల్లి గ్రామంలో దివంగత ఎంపీటీసీ సభ్యుడు బద్దం నాగేశ్వర్ రెడ్డి తల్లి బద్దం లక్ష్మి మృతిచెందగాఆకుటుంబాన్ని పరామర్శించారు.

మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో కాగు రాజ మల్లయ్య తల్లి మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

ఆయా గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత, నరసయ్య కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, గుండంపల్లి సర్పంచ్ డప్పుల పద్మ, నరసయ్య నాగునూరి గంగాధర్ గౌడ్,మారంపల్లిరాములు,మారంపల్లిముత్తయ్య, పుల్లారెడ్డి, బొమ్మెనరాములు,మామిడి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను సందర్శించిన నితి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు




**నిర్మల్ జిల్లా ,జనసముద్రంన్యూస్, ప్రతినిధి డిసెంబర్ 23**

నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు, మంగళవారం పెంబి బ్లాకులోని పలు గ్రామాలను సందర్శించారు. పెంబి మండల కేంద్రంతో పాటు, నాగపూర్, మందపల్లి, కోసగుట్ట, శెట్పల్లి, జంగుగూడ గ్రామాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడుతూ, వారి విద్యా బోధన, వారికి కల్పిస్తున్న భోజనం, మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకొని జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రం, ఫార్మర్ ప్రోడక్ట్ ఆర్గనైజేషన్ లు పరిశీలించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం అమలుతో పెంబి బ్లాకు అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు.

పెంబి బ్లాకు అభివృద్ధిలో అధికారుల క ృషి, ప్రజల భాగస్వామ్యం గొప్పదని కొనియాడారు.

భవిష్యత్తులో పెంబి బ్లాకును మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. మహిళా స్వయం సంఘాలతో ముఖాముఖి చర్చించి, మహిళా సంఘాల ద్వారా పొందిన లబ్ధి, తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు.


పలువురు, ప్రత్యేక అధికారిని శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించారు.

ఈ పెంబి బ్లాకు సందర్శనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టి సంక్షేమ అధికారి అంబాజీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ప్రత్యేక అధికారి వెంట ఉన్నారు.

# నిడుగల్లు కొండపైన కొలువు దీరిన నందీశ్వరుడు

**-నాటి నీలాంజయ గిరే నేటి నిడుగల్లు.**
**-ఈ ఆలయంను విజయదుర్గ, హంపిని పిలుస్తారు..**
**-నిరూపమాన శిల్పాకళ విగ్రహాలు వెలసిన వైనం.**
**- 13వ శాతాబ్దంలో నిడగళ్ళు చోళులు పాలన..**
**-కొండలో సామ్రాజ్యం రాజులు సంస్థానం..**
**-గుప్తనిధుల కోసం స్వార్ధపరులు ఆలయాలులో ధ్వంసం....**
**-ఘన చరిత్రక ప్రాంతానికి ప్రతిరూపం నిడగల్లు.....**
**-నిడగల్లు కోటపై ప్రత్యేక కధనం ప్రచురితం....**









**కుందుర్పి, డిసెంబర్, 23, జనసముద్రం న్యూస్**

ఏపీ రాష్ట్రంలో కుందుర్పి మండలం సరిహద్దు ప్రాంతమైన కర్ణాటకలోని నిడగల్లు గ్రామంలో 1250 అడుగులు ఎత్తులో కొండలు వెలసిన నందీశ్వరుడుభక్తులకు కొలువదీరేలా దర్శనమిచ్చేలా వెలిశాడు. ఆదివారం నిడుగల్లు కోటను కుందుర్పి సినీయరు జర్నలిస్ట్ సందర్శించి , పరిశీలించి పాఠకులకు కోట, ప్రాచీన పురాతన ఆలయాలు ఘనచరిత్రను ప్రత్యేక కథనం ప్రచురితం చేసాము. ఈ గిరి పైన వినూత్న రీతిలో పరమశివుడు పాణివట్టం పైన నందీశ్వరుని విగ్రహ రూపంలో వెలసగా. ఈ విగ్రహం లోనే చిన్నటి శివలింగము నాగసర్పాన్ని అలనాటి శిల్పాకారులు చాలా అద్భుతంగా మలచడం విశేషం. అలనాటి రాజుల కాలంలోనే ఈ గిరి పై విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఐదు అడుగుల ఆలయం ఎదుటనే ధ్వజస్తంభం వెలసినది.ఆ స్తంభంలో శ్రీ దేవత సుందరమైన విగ్రహాలు వెలిశాయి. కన్నడ భాషలో చరిత్రను తెలిపే శివలింగం కల రాతి శిలా శాసనాలు వెలిశాయి. సముద్ర భూమట్టానికి 1250 ఎత్తులో గిరి వెలిసాగా, అల్లాదకరమైన ప్రశాంతకరమైన వాతావరణం నడుమ పచ్చదనం వరిదేట్రుతుంది. గిరి నుంచి జనులు ఎటు చూస్తున్నా కనిచూపుమేర పచ్చదనంతో దర్శనమిస్తుంది. పర్యాటకులు, భక్తులు గిరి అదిష్టించడానికి సరైన మెట్ల సౌకర్యం లేక తీవ్రఇబ్బందులు పడాల్సిందే. కొండపైకి ఎక్కడానికి భక్తులకు స్వామి వారి సునాయాసంగా పైకి తీసుకెళ్తాడు. మరల తిరిగి క్రిందికి వచ్చేసరికి భక్తాదులు దారి తప్పి ఇక్కట్లు పడతారు దిగడానికి పలు రహదారులు కలవు. కోట గోడలు, గోపురాలు బురుజులు, పలు ,శివాలయంలోని గుప్త నిధులు వేటగాళ్లు స్వార్ధంతో తవ్వకాలు జరిపి ధ్వంసం చేసిన ఘటనలు ప్రత్యక్షంగా అనువాల్లు కనిపిస్తున్నాయి నేటికీ. ప్రస్తుతం కోటలు బురదలు ఆలయాలన్నీ శీదిలా వ్యస్థకు చేరాయి. శివాలయం వెలిసినది సుందరమైన గిరి పైన ఆలయానికి ముఖ ద్వారంపై గజలక్ష్మికి ఇరువైపుల గజరాజులు స్వాగతం పలుకుతున్నాయి. శైవ ద్వార పాలకులు ఒక చేతితో కుడి ప్రక్కన త్రిశూలం గదా, ఎడమ చేతిలో డమరు అభయాస్తాలలో దర్శనమిస్తారు. ఇక్కడ సూర్య, చంద్రులు చిహ్నాలుకల కన్నడ భాషలో శిలా శాసనాలు కనిపిస్తున్నాయి.


గర్భగుడిలో జ్యోతిర్లింగం ఎదురుగా నంది విగ్రహం వెలిశాయి. వినాయకుడు, జోడునాగులు విగ్రహాలు ప్రతిష్టించారు. స్వామి వారికి భక్తులు శివానామ స్మరణతో తెరిస్తే సకల పాపాలు హరణం అవుతుంది. నందీశ్వరుడు శివుడు,యెగ లక్ష్మీ నరసింహ, వీరభద్ర స్వామి వారు గొప్ప మహిమన్వితులైన భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెరిజల్లు తున్నారు. గిరికి విద్యుత్ సౌకర్యం కల్పించారు కర్ణాటక ప్రభుత్వం వారు. దక్షిణ భారతదేశంలోనే చాలా పవిత్రమైన క్షేత్రం నిడిగల్లు వెలిసింది. నిడుగల్ మారెమ్మ ను నూతన పూలగంపలో కాలినడకన గోడసంద్రంకు వెళ్ళితేనే నిడుగంటమ్మ రాగానే గోడసంద్రంమారెమ్మ పౌలు వద్దకు బయలు దేరుతారు.వీరుద్దరు కలయికతోనే మధ్యాహ్నం తుమ్మల మారేమ్మ జాతర కొనసాగుతుందని చెప్పారు. గిరి అపారమైన ఘన చరిత్ర కలదు. కర్ణాటకలో ఎంతోమంది రాజులు పరిపాలన ఇక్కడ జరిగింది. గిరి చూట్టు సుమారు 110 ప్రాచీన ఆలయాలు వేదికగా వెలసడం చాలా గొప్ప విషయం. ఇక్కడ అనేక చరిత్ర ప్రాంతాలైన కుందుర్పి, హేమావతి ,రత్నగిరి ,నిడుగల్లు, కంబదూరు ,కళ్యాణదుర్గం, గుత్తి ,రాయదుర్గం ,పెనుగొండ తదితర ప్రాంతాలు అత్యంత ప్రాధాన్యత సంచరించు కున్నాయి. ఈ నిడుగల్లు క్షేత్రం చారిత్రక వివరాల్లోకి వెళితే.ఆ గ్రామస్తులు బొయ, అంజనప్ప ,శినప్ప, వైబి, హనుమంత రాయుడు లు తెలిపిన మరిన్ని వివరాలు ఇలా. నిడుగల్లు కోట చరిత్ర నేపథ్యంలోకి వెళితే కర్ణాటకలోని తుముకూరు జిల్లా ,పావుగడ తాలూకా, నిడగల్ ఓబలి, నిడుగల్లు గ్రామంలో అతి ప్రాచీన చరిత్ర గల ప్రాంతాలలో నిడుగల్లో కోట ఒకటిని చెప్పడం సందేహం లేదు. హేమావతి నొలంబ రాజులు 9 లేక 10వ శతాబ్దంలో ఆలయం నిర్మించినట్టు ఇక్కడ శిలాశాసనం ద్వారా చరిత్ర తెలుస్తుంది. గిరి క్రిందన సోమేశ్వర ,పార్శ్వర, వీరభద్ర, యోగ లక్ష్మీనరసింహ, ఆంజనేయ, గంగాధర, ఈరన్న, మారెమ్మ ,ఇలా నామాల కల ఆలయాలును అలనాడు సుందరంగా నిర్మించారు. నాడు నీలాంజనేయ గిరి నేడు కాలక్రమణ నిడుగల్లు గ్రామం నామకరణంగా రూపాంతరం చెందిందని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. గిరిలో కోట శిథిల స్థలాన్ని మూడు భాగాలుగా విభజించారు. ఒకటి ప్రారంభం రెండు మద్యమ భాగం, మూడు చివరి భాగాలుగా ఒక దారం నుంచి నంది విగ్రహం వరకు రాజువారి నిలయం నేడు శిథిలావస్థకు చేరింది. ఈ కోటలో కాలా ఆంజనేయ కోట,


కాలహస్తన కోటని అంటారు, భైరవకోట ,బసవన కోట, చెన్నారాయన కోట ,అల్లమ్మర దేవుని కోట, బెస్తరకోట, వీరభద్రని కోట ,వృత్తాలను ఆరు కోటలుగా నిర్మించారు అలనాడు. అవి నేడు కనపడవు. కర్ణాటకలోని చిత్రదుర్గం రాజులు ఈ కోటను పరిపాలన కొనసాగించారు అప్పటిలో రాతి మట్టితో 15 లేదా 16వ శతాబ్దాలలో ఈ కోటలను గట్టిమట్టి రాతితో సుందరంగా నిర్మించారు. కొన్ని నేటికి కోటలు చెక్కుచెదరలేదు. కొన్ని శీధిల వ్యస్తకు చేరాయి. దక్షిణ భారతదేశ భాగంలో ఈ కోటను 13వ శతాబ్దంలో నిడిగల్లు చోళులు పరిపాలన కొనసాగించారు. రాజులు అప్పటిలో తుముకూరు, మధుగిరి, చెల్లకెర, పావగడ, మలకల్మూరు, అనంతపురం,గుడిబండ మడకశిర ఈ ప్రాంతాన్ని కలుపుకొనిపరిపాలన కొనసాగించినట్టు తెలుస్తుంది. శత్రు రాజుల భారి నుంచి రక్షణ పొందడానికి గిరిలో నేటికీ స్వరంగ మార్గం ఏర్పాటు చేసిన దాఖలు స్పష్టంగా ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి అన్నవాళ్ళు. బసవన్న ,రాజు లు ఉన్న రాతి విగ్రహాలు సుందరంగా వెలిశా యి. చాళుక్యులు పాల్య గాళ్లు నిడగల్లు చోళులు,విజయనగర సామ్రాజ్య పాలకులు , అసురులు పరి పాలన చేశారు. ఇక్కడ ఎంతో మంది ఋషులు,మునులు కఠోర తపస్సు చేశారు. 1938లో చోళులు ఇక్కడికి వచ్చారని ఈ కోటను పరిపాలనకు శ్రీకారం చుట్టినట్టు ఇలా శాసనాల ద్వారా చరిత్ర తెలుస్తుంది. బొమ్మ దేవ చోళ రాజులు ఈ కోటను పరిపాలించిన రాజు అని, మంత్రి బీచా నిడగల్లుకోట పాలనను మరింత బలోపేతం చేశారు. చోళులు ఎవరైతే ఉన్నారో ఈ కోటను కాలాంజనేయ కూటని,లేదా కాలహస్తకటని పేరు పెట్టారు. ఎలంగో గౌడ చోళులు పరిపాలన కొనసాగడంలో కాలాంజనేయ కోటు పేరు పెట్టారు. 1285లో నిడిగల్లు దుర్గాన్ని అనియ నరసింహ అక్రమంగా గెలుచుకున్నారు. నిడిగల్లు కు విజయదుర్గం అని,హంపిని ఆనాడు నామ కరణం చేశారు. ఇరగలా చోళ తన శత్రువు అయిన బూచప్ప నాయుడుతో నాయకులుచే చేతులు కలిపారు. బోచప్ప నాయక యుద్ధం చేసి కోటను వశం చేసుకున్నారు. వనెల్లా దండ నాయక, 1292లో నిడుగల్లు చోళులు వీర గణేష్ ను చంపి కోటను వశం చేసుకున్నారు. ఇలా ఎంతోమంది పాళ్యగాళ్లు ఈ కోటను పరిపాలన చేశారు. ఇక వీర గణేష్ కు మరో కొడుకు ఇరంగోల చుట్టు ప్రక్కన కోటలనుగుడిబండ,మడకశిరకు,లునువదిలివేశారు. నిడగల్లు రాజు వంశం తిప్పేనాయక వుండేవారు. ఇతనికి రాజుకు ఏడుగురు కొడుకులు వుండేవారు . అలనాటి రాజుల కాలంలో శత్రువులపై ఇద్దరు దాడులు జరిపిన సమయంలో వాడిన ఫిరంగుల నేటికీ చెక్కుచెదరలేదు. వీటిని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భద్రత కల్పించాలి. 1346-47 లో విజయనగర సామ్రాజ్యం 14వ శతాబ్దంలో కొనసాగింది. కొండ క్రింద భాగంలోని శ్రీ యోగా, లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద 110 ప్రసిద్ధిగాంచిన ఆలయాలు నిడుగల్ వేదికగా వెలిసింది. యుద్ధ సమయంలో సైనికులు నేలకొరిగిన వారి గౌరవం కోసం ఆనాటి రాజులు వీరగల్లు విగ్రహాలను శిల్ప కళాకారులుచేశిల్లాలు విగ్రహం చెక్కించారు. ఇక్కడ అమరశిల్పి జక్కన్న తయారు చేసిన శిల్పం స్వామి వారు దక్షిణ దిశ ముఖముఖ ద్వారం తో వెలసినది యోగ లక్ష్మీనరసింహస్వామి. నందీశ్వర ,దక్షిణామూర్తి, ఆలయాలు వెలిశాయి. రామలక్ష్మణ దొన ,రామా లింగేశ్వర దొణలు వెలిసాయి.

అలనాడు రామలక్ష్మణులు ఇక్కడికి నిడుల్లుకు వనవాసం రాగా నీటి దాహార్తితో తీర్చుకోవడానికి రాముడు బాణం ధరణిలో వేయగా నీరు లభ్యమైనవి,ఈరెండు దోనలులో వివాహం అయి సంతానం లేని వారికి ఇక్కడ స్నానం చేసి పూజలు చేసినచొ సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తులకు నమ్మకం కలదు. 1967లో హైధరు అలి అనంతరం టిప్పు సుల్తాన్ పరిపాలించారు. ఈ కొలనులులో నీరు నిరంతరం కలదు ఈ నీరును భక్తులు సేవిస్తే రోగాలు నయనం అవుతావని నమ్మకం. మైసూర్ వడియార్ వంశస్థలచే 14 98లో ఏడు సంవత్సరాలలో సమయంలో నిడగల్లు కోటను నిర్మించారు. ఈ కోటలో సిద్దేశ్వర గృహ పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏదిఏమైనా కర్నాటక ప్రభుత్వం, తూముకురు జిల్లా పురావస్తు శాఖ అధికారులు స్పందించి వెంటనే కోటపురోబివృద్ధికి ,నిడగల్లు కోటను భవిష్యత్తులో పర్యాటక కేంద్రంగాను తీర్చి దిద్దేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# బెస్తరపల్లిలో గ్రామ దేవత సవరమ్మ బారీ జాతర.

**-నూట మూడు ఏళ్ల అనంతరం ఈ జాతర మహెూత్సవాలు.**
**-జాతర ఏర్పాట్లకు నిమగ్గం నిమగ్నంలో గ్రామస్తులు...**





**కుందుర్పి, డిసెంబర్ 23,జనసముద్రం న్యూస్**

మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో ప్రజల ఆరాధ్య దైవమైన ఆ గ్రామ దేవత సవరమ్మ ఆలయం వెలిసింది. ఈ క్రమంలోనే 2026 జనవరి 6 నుంచి 7 వరకు రెండు రోజులపాటు గ్రామ దేవత సవరమ్మ జాతర మహెూత్సవాలును నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామస్తులు సోమవారం తెలిపారు. తద్వారా ఈ జాతర గత 103 ఏళ్ల అనంతరం గ్రామ దేవత జాతర మహెూత్సవాలు నిర్వహించడం పట్ల ఆ గ్రామస్తులు సంతోషం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సవరమ్మ దేవాలయం ఆవిర్భవించి వందేళ్ల గడిచిపోయింది అన్నారు.

ఈ జాతర భారీ ఎత్తున నిర్వహణకు ఇప్పటినుంచే అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు అని తెలుస్తుంది.

గ్రామంలో 3000 కలవని ఒక్కొక్క ఇంటికి 50 వేల రూపాయలు చొప్పున జాతర నిర్వహణ ఖర్చు చేయాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారని తెలిసింది. ఇలా గ్రామంలో అమ్మవారి జాతరను భారీ ఎత్తున విందు భోజనాలు ఏర్పాట్లకు సుమారు 15 కోట్లు దాకా వ్యయం ను వెచ్చించినట్టు ఆ గ్రామస్తులు పలువురు మనం సీనియర్ విలేకరితో వాపోయ్యారు. ఏది ఏమైనా ఈ జాతర 13 ఏళ్ల అనంతరం జరగడంతో ఈ జాతరను భారీ ఎత్తున కనీవినీఎరుగని రీతిలో నిర్వహణనుసంకల్పించినట్టు గ్రామస్తులువివరించారు.

గ్రామ దేవత సవరమ్మ జాతర మహెూత్సవాలను ఈ రెండు రోజుల పాటు విజయవంతం చేయాలని ఆగ్రామస్తులువేలసంఖ్యలోబందుగణంను భక్తులును కోరుతున్నారు.